www.peoplesnews.in

హైదరాబాద్

పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 182 గురువారం, నవంబర్ 19, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



ఎస్సీ, ఎస్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం

- రాజకీయ ప్రాతినిధ్యం నుంచి విద్య, వైద్యం, ఉపాధి వరకు ప్రత్యేక ప్రాధాన్యత.. అణగారిన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 18 : రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఆయా వర్గాలకు సముచిత అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో పార్లమెంటరీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే, ఇతర సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను

మిగతా2లో...



ప్రధాని మోదీతో ప్రిన్స్ విలియం, కేట్ భేటీ

- మూడు రోజుల భారత పర్యటన ముగింపు.. భారత్‌బ్రిటన్ సంబంధాలు, వాణిజ్యం, పర్యావరణ అంశాలపై చర్చ



ఆసియా-పసిఫిక్ దేశాల ఐక్యతకు జిన్‌పింగ్ పిలుపు

- పరస్పర సహకారం, శాంతి, స్వేచ్ఛా వాణిజ్యంతో ఉమ్మడి అభివృద్ధి సాధిద్దామని సూచన

షెన్‌జెన్,నవంబర్ 18(పిసిడబ్ల్యూ న్యూస్): ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని దేశాలన్నీ విభేదాలను పక్కనపెట్టి, పరస్పర సహకారంతో ఒకే కుటుంబంలా ముందుకు సాగాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ప్రాంతీయ శాంతి, ఆర్థిక స్థిరత్వం, ఉమ్మడి అభివృద్ధి కోసం దేశాల మధ్య సహకారం మరింత బలోపేతం కావాలని ఆయన

మిగతా2లో...

నాగార్జునసాగర్‌లో జలదోపిడీకి కుట్ర!

- తాగునీటి పేరుతో 9 టీఎంసీల నీటి తరలింపునకు ప్రయత్నం.. తెలంగాణ హక్కులను కాపాడాలి: కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 18 : నాగార్జునసాగర్‌లో భారీ సొరంగం నిర్మించి తెలంగాణ నీటి హక్కులను దెబ్బతీసేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తాగునీటి పథకం పేరుతో డెడ్‌స్టోరేజీ నుంచి తొమ్మిది టీఎంసీల నీటిని తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా పనులు చేపడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్నా సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ విజయపురి సౌత్ వద్ద ఏడాదిగా సొరంగం నిర్మాణ పనులు జరుగుతున్నాయని,

మిగతా2లో...

భారత్ ఆర్థిక విపత్తు దిశగా పయనం!

- దేశంలో నిరుద్యోగం తీవ్రం.. విద్యావ్యవస్థలోనూ లోపాలు.. తయారీ రంగాన్ని బలోపేతం చేయాలి: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,నవంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్): దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోందని, భారత్ ఆర్థిక విపత్తు అంచున ఉందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాలోని న్యూయార్క్ కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యాపకులతో జరిగిన సమావేశంలో ఆయన దేశ ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, విద్యా వ్యవస్థలోనూ అనేక లోపాలున్నాయని పేర్కొన్నారు. దేశ యువతకు భవిష్యత్తుపై భరోసా కలగడం లేదన్నారు. దాదాపు దశాబ్ద కాలంగా దేశ ఆర్థిక నమూనా ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదని విమర్శించారు.చిన్న, మధ్య తరహా

మిగతా2లో...



నేడు సిద్ధిపేటకు సీఎం రేవంత్ రెడ్డి

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం.. రూ.544.11 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

సిద్ధిపేట,నవంబర్ 18 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సిద్ధిపేట జిల్లాలో పర్యటించనున్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.మొత్తం

మిగతా2లో...



ఇందిరమ్మ బీమాకు ప్రత్యేక కేంద్రాలు

- గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ.. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా

హైదరాబాద్,నవంబర్ 18 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబాన్ని పథకంలో నమోదు చేయాలని, ఎవరూ మిగిలిపోకుండా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.బుధవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో పథకం అమలు ఏర్పాట్లపై సమీక్షించారు.

మిగతా2లో...

పేద విద్యార్థులకు కిషన్‌రెడ్డి భరోసా

- 4,741 మంది పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజుల చెల్లింపు బాధ్యత స్వీకరణ.. 87 ప్రభుత్వ పాఠశాలలకు లబ్ధి



హైదరాబాద్,నవంబర్ 18 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్‌రెడ్డి మరోసారి తన వంతు సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 87 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 4,741 మంది విద్యార్థుల పరీక్ష ఫీజులను ఆయనే చెల్లించనున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై పరీక్ష ఫీజుల భారం పడకుండా

మిగతా2లో...

ఎస్సీ, ఎస్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు.**రాజకీయ రంగంలోనూ ప్రాధాన్యత** ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. శాసనసభ స్పీకర్, మంత్రులుగా దళితులకు అవకాశం కల్పించామని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లలోనూ ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వంలోని కీలక పదవుల్లో అర్హత, అవకాశాలను బట్టి ఆయా వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నామని వివరించారు.**ఉన్నత విద్యలో కీలక అవకాశాలు**ఉన్నత విద్యా రంగంలోనూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐఐటీలకు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారిని ఉపకులపతులుగా నియమించి అవకాశం కల్పించామని తెలిపారు. విద్యాసంస్థల్లో సమాన అవకాశాలు కల్పించడం ద్వారా ఆయా వర్గాల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యతఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం వివరించారు.ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్), ఆరోగ్యశ్రీ పథకాల కింద విడుదల చేస్తున్న నిధుల్లో 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ వర్గాల లబ్ధిదారుల కోసం ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు వైద్య సహాయం అందించడంతో పాటు గృహ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.**ఎస్సీ వర్గీకరణ అమలు** దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు అత్యంత వెనుకబడిన వర్గాలకు అందేలా ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ప్రభుత్వ చర్యలను అభినందించిన కమిటీ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం చేపడుతున్న చర్యలను పార్లమెంటరీ కమిటీ సభ్యులు అభినందించారు. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ అమలు, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల ఏర్పాటు వంటి కార్యక్రమాలపై ప్రశంసలు వ్యక్తం చేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీగణేశ్, పార్లమెంటరీ కమిటీ సభ్యులు తపిర్ గావ్, హరిశ్చంద్ర మీనా, అనిల్ ఫిరోజియా, అరుణ్‌కుమార్, డి. ప్రసాదరావు తదితరులు, రాష్ట్ర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కృష్ణా బేసిన్‌కు మీరేం చేశారు?

తెలంగాణ నీటి వాటాపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్.. సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి అవసరాలపై ప్రశ్నలు



హైదరాబాద్,నవంబర్ 18 : కృష్ణా నదీ జలాల వినియోగం, పంపిణీలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కృష్ణా బేసిన్‌లోని జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటో వెల్లడించాలని డిమాండ్ చేశారు.నాగార్జునసాగర్ వద్ద ఆంధ్రప్రదేశ్ చేపడుతున్నట్లు ఆరోపిస్తున్న నీటి తరలింపు పనులను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. తాగునీటి పథకం పేరుతో సుమారు 9 టీఎంసీల నీటిని తరలించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జలశక్తి శాఖకు ప్రభుత్వం ఏం ఫిర్యాదు చేసిందని ప్రశ్నించారు.కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటా కోసం ప్రభుత్వం గట్టిగా పోరాడాలని అన్నారు. హైదరాబాద్‌తో పాటు పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన 40 టీఎంసీల కేటాయింపుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనుల పురోగతిపైనా ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మరోవైపు, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఏపీ ప్రతిపాదించిన 1.8 టీఎంసీల తాగునీటి పథకంపై కృష్ణా బోర్డు, కేంద్ర జలశక్తి శాఖకు అభ్యంతరాలు తెలిపిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణకు 555 టీఎంసీల నీటి వాటా కోరుతూ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.

భారత్ ఆర్థిక విపత్తు దిశగా పయనం!

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలు, వ్యవసాయమే భారత ఆర్థిక వ్యవస్థకు ప్రధాన బలమని రాహుల్ అన్నారు. ఈ రంగాలే పెద్దఎత్తున ఉపాధి కల్పిస్తాయని, తయారీ రంగాన్ని తిరిగి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా పథకాలు ఆశించిన స్థాయిలో తయారీ రంగాన్ని అభివృద్ధి చేయలేకపోయాయని విమర్శించారు. సేవారంగం ద్వారా మాత్రమే దేశంలోని యువతకు తగినంత ఉపాధి కల్పించడం సాధ్యం కాదన్నారు.దేశంలో ప్రైవేటు పెట్టుబడులు ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించిన రాహుల్.. కొద్ది పెద్ద వ్యాపార సంస్థలకే అభివృద్ధి అవకాశాలు పరిమితమవుతున్నాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే చిన్న పరిశ్రమలు, వ్యవసాయం, తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.**రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ విమర్శలు** రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. విదేశీ వేదికలపై దేశ ఆర్థిక వ్యవస్థ, ప్రజాస్వామ్యంపై ప్రతికూల వ్యాఖ్యలు చేస్తూ భారత్ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని పేర్కొన్నారు. దేశ ప్రగతిని రాహుల్ గాంధీ జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు.దీంతో అమెరికాలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీ మధ్య మరోసారి రాజకీయ విమర్శలకు దారితీశాయి.

పేద విద్యార్థులకు కిషన్‌రెడ్డి భరోసా

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక కారణాలతో ఏ ఒక్క విద్యార్థి కూడా పరీక్షలకు దూరం కాకూడదన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు చదువుపై మరింత ఆసక్తి పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తుకు ప్రోత్సాహం అందించడమే ఈ సహకారం వెనుక ఉద్దేశమని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమాన్ని కిషన్‌రెడ్డి గత కొన్నేళ్లుగా కొనసాగిస్తున్నారు.

ఈ ఏడాది కూడా వేలాది మంది విద్యార్థుల పరీక్ష ఫీజుల బాధ్యతను స్వీకరించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూత అందిస్తున్నారు. పదో తరగతి పరీక్షలను భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

బరాక్ క్షిపణుల ఆధునికీకరణకు రూ.1,976 కోట్ల ఒప్పందం

- భారత నౌకాదళ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం.. ఇజ్రాయెల్ సంస్థతో రక్షణ శాఖ ఒప్పందం



న్యూఢిల్లీ,నవంబర్ 18 : భారత నౌకాదళ యుద్ధనౌకల్లో మోహరించిన బరాక్ పాయింట్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థల ఆధునికీకరణకు రక్షణ శాఖ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకోసం ఇజ్రాయెల్‌కు చెందిన ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ (ఐఏఐ) సంస్థతో రూ.1,976.40 కోట్ల ఒప్పందంపై బుధవారం సంతకాలు చేసింది. న్యూఢిల్లీలో రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.ఈ ఒప్పందంలో భాగంగా బరాక్ క్షిపణి వ్యవస్థల హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లను ఆధునికీకరించడంతో పాటు పాతబడిన పరికరాలకు నిర్వహణ చేపట్టనున్నారు. దీనివల్ల క్షిపణి వ్యవస్థల పనితీరు, రక్షణ సామర్థ్యం మరింత మెరుగుపడనున్నాయి.బరాక్ వ్యవస్థలు భారత నౌకాదళ యుద్ధనౌకలను వైమానిక దాడులు, ఇతర గగనతల ముప్పుల నుంచి రక్షించేందుకు ఉపయోగపడతాయి. తాజా ఆధునికీకరణతో నౌకాదళానికి మరింత శక్తిమంతమైన, సుదూర వైమానిక రక్షణ సామర్థ్యం అందుబాటులోకి రానుంది.

ప్రధాని మోదీతో ప్రిన్స్ విలియం, కేట్ భేటీ

న్యూఢిల్లీ,నవంబర్ 18 : బ్రిటన్ యువరాజు ప్రిన్స్ విలియం, యువరాణి కేట్ మిడిల్టన్ బుధవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మూడు రోజుల భారత పర్యటన ముగింపు సందర్భంగా జరిగిన ఈ భేటీలో భారత్‌బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ సహకారంపై చర్చించారు.ముంబైలో జరిగిన ఎర్త్‌షాట్ ప్రైజ్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రాజ దంపతులు ఢిల్లీకి చేరుకున్నారు. పర్యావరణ సమస్యలకు వినూత్న పరిష్కారాలను ప్రోత్సహిస్తున్న ఎర్త్‌షాట్ ప్రైజ్ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో భారతీయ ఆవిష్కరణలు, ప్రతిభను ప్రపంచానికి చాటుతున్న ఈ కార్యక్రమం ప్రాధాన్యతను కొనియాడారు.భారత్, బ్రిటన్ మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని మోదీ ఆకాంక్షించారు. ఇటీవల అమల్లోకి వచ్చిన ఇరు దేశాల సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ద్వారా ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపునిచ్చి, ఇరు దేశాల ప్రజలకు ప్రయోజనాలు కల్పించాలని పేర్కొన్నారు.భారత పర్యటనలో భాగంగా ప్రిన్స్ విలియం ముంబైలోని ప్రముఖ సినీ నిర్మాణ సంస్థను సందర్శించగా, కేట్ మిడిల్టన్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో మాట్లాడారు. క్రికెట్, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాల్లోనూ రాజ దంపతులు పాల్గొన్నారు.

ఆసియా-పసిఫిక్ దేశాల ఐక్యతకు జిన్‌పింగ్ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షించారు.ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వేదిక (ఏపీఈసీ) సమావేశం నేపథ్యంలో నిర్వహించిన సీఈఓల సదస్సులో జిన్‌పింగ్ ప్రసంగించారు. స్వేచ్ఛా వాణిజ్యం, పరస్పర విశ్వాసం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం ప్రాంతీయ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, దేశాలు కలిసి పనిచేస్తే అభివృద్ధికి కొత్త అవకాశాలు సృష్టించుకోవచ్చని తెలిపారు.చైనా 20262030 పంచవర్ష ప్రణాళిక ప్రపంచ దేశాలకు, ముఖ్యంగా పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలను అందిస్తుందని వివరించారు. ఆర్థిక, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని విస్తరించుకోవాలని సూచించారు.రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో ఏపీఈసీ సభ్య దేశాల ప్రతినిధులతో పాటు పలువురు ప్రపంచ నాయకులు, వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చిలీ అధ్యక్షుడు జోస్ ఆంటోనియో కాస్ట్, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంలు హాజరయ్యారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతం లో పరస్పర సహకారం, వాణిజ్య సంబంధాల బలోపేతంపై ఈ సమావేశంలో చర్చలు జరగనున్నాయి.

నేడు సిద్ధిపేటకు సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రూ.544.11 కోట్ల విలువైన అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.451 కోట్ల పనులకు శంకుస్థాపనలు, రూ.93 కోట్ల పనులను ప్రారంభించనున్నారు.

అలాగే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.సీఎం పర్యటన నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దామోదర రాజనర్సింహ సభా ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సభకు భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో తాగునీరు, పార్కింగ్, బారికేడ్లు, భద్రత, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌ల ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇందిరమ్మ బీమాకు ప్రత్యేక కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి గ్రామ పంచాయతీతో పాటు మున్సిపాలిటీల్లోని వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రత్యేక యాప్, ఆన్‌లైన్ నమోదు సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకురానున్నారు. ఇప్పటికే నేతన్నలు, గీత కార్మికులు, ఇతర కార్మిక వర్గాలకు అందిస్తున్న జీవిత బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడంతో పాటు ప్రస్తుత ప్రమాద బీమా ప్రయోజనాలను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.నమోదు ప్రక్రియలో స్వయం సహాయక సంఘాల సేవలను వినియోగించుకోవాలని, అర్హులైన కుటుంబ సభ్యుల వివరాలు, బీమా పొందే వ్యక్తి, నామినీల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 19 నుంచి నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండగా, అర్హులైన కుటుంబాలందరికీ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు.

నాగార్జునసాగర్‌లో జలదోపిడీకి కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

510 అడుగుల డెడ్‌స్టోరేజీ స్థాయి నుంచి కూడా నీటిని తరలించేలా ప్రణాళిక రూపొందించారని ఆరోపించారు. సుమారు 1,650 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మించి నీటిని తరలించే ప్రయత్నం జరుగుతోందని, తాగునీటి పథకం ముసుగులో సాగునీటిని కూడా తరలించే ప్రమాదం ఉందన్నారు.తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా గతంలో వ్యవహరించిన ఆదిత్యనాథ్ దాస్‌ను రాష్ట్ర సాగునీటి సలహాదారుగా ఎలా నియమించారని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఆయన కేంద్రానికి లేఖలు రాశారని ఆరోపించారు. ఈ నియామకంపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కృష్ణా జలాల్లో తెలంగాణకు మిగిలిన 40 టీఎంసీలను తాగునీటి అవసరాలకు కేటాయించాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు లేఖ రాశారా లేదా స్పష్టం చేయాలన్నారు. హైదరాబాద్‌తో పాటు పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాల తాగునీటి అవసరాలపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు.కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు మొదటి నుంచీ అన్యాయం జరిగిందని కేటీఆర్ విమర్శించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు 8.8 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పినా ప్రస్తుతం ఆరు లక్షల ఎకరాలకు మించి అందడం లేదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను నిలిపివేయడంపై కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నాగార్జునసాగర్‌లో నీటి తరలింపు ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ న్యాయపోరాటంతో పాటు ప్రజా ఉద్యమం చేపడుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. నల్లగొండలో భారీ బహిరంగ సభ నిర్వహించడంతో పాటు మహబూబ్‌నగర్ జిల్లాలోనూ నీటి హక్కుల కోసం ఉద్యమ కార్యాచరణ చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ మంత్రులు జి. జగదీశ్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, రవీంద్ర నాయక్, గ్యాదరి కిశోర్, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌ను కలిసిన ఆర్టీసీ ఎండీ

హైదరాబాద్,నవంబర్ 18 : టీజీఎస్ ఆర్టీసీ నూతన వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అనిల్‌కుమార్ బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును మర్యాదపూర్వకంగా కలిశారు.హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ భేటీలో ఆర్టీసీ ప్రస్తుత పరిస్థితి, సంస్థ అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పన, సంస్థను మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు. ఆర్టీసీ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు.

టేకుమట్ల బ్యాంకుల్లో మధ్య దళారుల వ్యవస్థను రద్దు చేయాలి

- అధిక వడ్డీలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మధ్య దళారులు
- సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్



టేకుమట్ల నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : టేకుమట్లమండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్, కాకతీయ గ్రామీణ బ్యాంకుల్లో కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మధ్య దళారుల వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో రైతులకు అందాల్సిన రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవల విషయంలో కొంతమంది మధ్య దళారులు జోక్యం చేసుకుంటూ రైతుల నుంచి అధిక వడ్డీలు, అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, ఇటువంటి మధ్య దళారుల కారణంగా మరింత అప్పుల భారానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బ్యాంకుల ద్వారా నేరుగా సేవలు అందించాల్సిన అధికారులు, మధ్య దళారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. బ్యాంకులకు వచ్చే రైతులను దళారుల వద్దకు పంపకుండా, వారికి అవసరమైన రుణాలు, బ్యాంకింగ్ సేవలను పార దర్శకంగా అందించాలని సూచించారు.మధ్య దళారులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధిక వడ్డీల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యూనియన్ బ్యాంక్, కాకతీయ గ్రామీణ బ్యాంకుల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బ్యాంకుల్లో మధ్య దళారుల జోక్యాన్ని పూర్తిగా అరికట్టాలని, రైతులకు నేరుగా బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేస్తా ఉన్న చర్యలు తీసుకోకపోతే రైతుల సమీకరించి బ్యాంకుల ముందు ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నాను సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు సంగి అంజయ్య సంగీరాజు గుర్రపు శంకర్ పాల్గొన్నారు

కేటీపీపీలో విషాదం..



గణపురం, నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు(కేటీపీపీ) ప్రాంగణంలో మంగళవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రాజెక్టులో ఆర్టిజన్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న లింగంపల్లి శ్రీనివాసరావును బొలెరో వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాదంతో ప్రాజెక్టు ప్రాంగణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ప్రమాద వివరాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు

ఉద్యమకారుల హామీల అమలుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

- మేడారం మహా పాదయాత్రను విజయవంతం చేయాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకుల పిలుపు



మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెలలో 22న, ములుగు జిల్లా మేడారంలో నిర్వహించనున్న సభ మహా పాదయాత్రకు సంబంధించి చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మూడు మండలాల సన్నాహక సమావేశం బుధవారం చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించారు. చిట్యాల మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జన్నె యుగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫోరం రాష్ట్ర కార్యదర్శి మండల రవీందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పున్నం రవి, నియోజకవర్గ కన్వీనర్ పైడిపల్లి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు ములుగు జిల్లా మేడారంలో జరిగే సభ మహా పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను



వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటినీ నెరవేర్చి ఉద్యమ కారులకు న్యాయం చేయాలని కోరారు.కేకే కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా, వెంటనే వెబ్‌సైట్ ప్రారంభించి ఉద్యమకారుల వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని, అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.
మేడారం మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు మూడు మండలాల ఉద్యమకారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కత్తి సంపత్, కాట్రేపుల కుమార్, మండల నాయకులు కన్నెబోయిన అశోక్, సాద మల్లయ్య, నిమ్మల సారయ్య, కంచర్ల కుమారస్వామి, పువ్వాటి హరికృష్ణ, బొడ్డు తిరుపతి, ఇజ్జగిరి ఆనందం చెక్క నర్సయ్య,, బొట్ల రవి, బయగాను గణపతి, జంబుల చంద్రమౌళి, కోడల రాయమల్లు, గొర్రె సతీష్, శ్రీరాం సదయ్య, భోగం నరసయ్య, గోల్కొండ చక్రపాణి, వేముల శ్రీనివాస్, గుండ రవీందర్, గురుకుంట్ల కిరణ్, రాయిని శ్రీకాంత్, ఉప్పుల కిరణ్, ఓదెల రాజ్ కుమార్, జక్కుల కిరణ్, కాట్రేపుల రాజయ్య, గుర్రాల సుమన్, గుడిమల్ల రమేష్, దేవరకొండ సత్యనారాయణ, గట్టు రవి, పున్నం చంద్రయ్య,
రాజయ్య, పాల్గొన్నారు

గౌడ సంఘం. సభ్యత్వాల కోసం నైపుణ్య పరీక్ష



గణపురం ,నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : మైలారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కొత్త సభ్యత్వాల కోసం దరఖాస్తు చేసుకున్న 40 మంది అభ్యర్థులకు తాడిచెట్లు ఎక్కే నైపుణ్యాన్ని అధికారులు పరిశీలించారు. ములుగు ఎక్సైజ్ సీఐ టి. సుస్మిత ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ డి. రాజేందర్, కానిస్టేబుళ్లు ఎం. రాజు, ఏ. బీర్బల్, బి. నరేష్, ఎన్. శ్రావణి ఈ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో మైలారం గౌడ సంఘం అధ్యక్షుడు పబ్బ సదయ్య గౌడ్, డైరెక్టర్లు గునిగంటి కృష్ణ, మోటపోతుల సమ్మయ్య గౌడ్, పబ్బ సంతోష్ గౌడ్, సాంబయ్య గౌడ్, కిరణ్ గౌడ్, రవి గౌడ్, మద్ది సత్యం గౌడ్, సురేష్, శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి నుండి బావుసింగ్ పల్లికి వెళ్తుండగా ఇంటి డాక్యుమెంట్ గల్లంతు

భూపాలపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి మండలం, పెద్దపూర్ గ్రామ పరిధిలోని బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన శ్రీపతి రాజేందర్ (40), తండ్రి నర్సయ్య, వృత్తి ప్రైవేటు ఉద్యోగి, తనకు చెందిన 102 యొక్క ఇంటి డాక్యుమెంట్ (నెంబర్ 1553) ను పోగొట్టుకున్నారు.భూపాలపల్లి నుంచి బావుసింగ్ పల్లి గ్రామానికి బైక్ మీద వెళ్తుండగా మార్గమధ్యంలో డాక్యుమెంట్ పడిపో యినట్లు బాధితుడు తెలిపారు. ఎంత వెతికినా దొరకక పోవడంతో ఆందోళన చెందుతున్నారు.
ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికితే దయచేసి బాధితునికి తెలియజేయగలరని కోరుతున్నారు. డాక్యుమెంట్ అందజేసిన వారికి తగిన సత్కారం చేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్



హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) :హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్, బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞాన శిఖరాలకు చేరుకోవచ్చు!

- గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు
- విద్యార్థులకు బహుమతుల ప్రదానం
- కలం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు
- గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- ములుగు మున్సిపల్ వైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి









ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్): పుస్తక పఠనంతోనే అపారమైన విజ్ఞానాన్ని సంపాదించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ములుగు మున్సిపల్ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి అన్నారు. కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. విశిష్ట అతిథులుగా ఎస్బిఐ రిటైర్డ్ జనరల్ మేనేజర్ శంకర్ గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, వెంకటాపూర్ ఎస్ఐ చల్లరాజు, ప్రియనేస్తం ట్రస్టు అధ్యక్షులు పింగిలి నాగరాజు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ హాజరయ్యారు. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట హైస్కూల్‌లో కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. పుస్తక పఠనం విద్యార్థులలో ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను, విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వివిధ రంగాలకు సంబంధించిన విజ్ఞానదాయకమైన పుస్తకాలను కూడా చదవాలని సూచించారు. గ్రంథాలయాల్లో అందుబాటులో ఉండే విలువైన పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గతంలో గ్రంథాలయాలు జిల్లా, మండల కేంద్రాలకే పరిమితం కాగా, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సైతం గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో యువత ముందుకు వచ్చి గ్రంథాలయాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు, గ్రామ ప్రజలకు విజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.కలం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ సర్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల సలేంద్రం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లవెల్లి సాంబయ్య పటేల్ లను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.కాగా ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులను కలం ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, అమరావతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య స్కూల్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ కారు పోతుల యాదగిరి, అంబేద్కర్ సంఘం నాయకులు కొత్తపల్లి ఆనందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్లు స్వరూప, కవిత, హెడ్ కానిస్టేబుల్, గ్రామ పోలీస్ అధికారి బాలయ్య, ఉపాధ్యాయులు కొండ కృష్ణమూర్తి, ఫిజికల్ డైరెక్టర్ దీప్తి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



21 కేసుల్లో నిందితుడు.. పీడీ యాక్ట్ నిర్బంధానికి ముందే పరారీలో ఉన్న రౌడీషీటర్ అరెస్ట్!



- నాగ్‌పూర్ నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసుల వెల్లడి
- చార్మినార్ టాస్క్‌ఫోర్స్, భవానీనగర్ పోలీసుల సంయుక్త చర్యలు

హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) :వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 21 కేసుల్లో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్‌ను చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, భవానీనగర్ పోలీసులతో కలిసి అరెస్టు చేశారు. అతనిపై పీడీ యాక్ట్ కింద నిర్బంధానికి సంబంధించి ఉత్తర్వులు పెండింగ్‌లో ఉండగా, పరారీలో ఉన్న నిందితుడిని మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం.. భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన రౌడీషీటర్ మహ్మద్ నసీర్ అలియాస్ చోటు అలియాస్ చాకు నసీర్ (44) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఇతనిపై గతంలో ఆస్తి సంబంధిత నేరాలు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద పలు కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. మొత్తం 21 కేసుల్లో నిందితుడిగా ఉన్న అతను గంజాయి విక్రయాలకు అలవాటు పడ్డాడని పేర్కొన్నారు.
నిందితుడు తరచూ నాగ్‌పూర్‌కు వెళ్లి గంజాయి తీసుకొచ్చి, అవసరమైన వారికి విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు తెలిపారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ తన ప్రవర్తన మార్చుకోకుండా ప్రజాశాంతికి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడుతున్నాడని పేర్కొ న్నారు. ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ కింద నిర్బంధానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగు తుండగా, అతను పరారీలో ఉన్నట్లు తెలిపారు.విశ్వసనీయ సమాచారం అందడంతో చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం, భవానీనగర్ పోలీసులతో కలిసి ప్రత్యేకంగా గాలించి నింది తుడిని పట్టుకుంది. ఈ ఆపరేషన్ ఇన్‌స్పెక్టర్ సి. యదేందర్, భవానీనగర్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎన్. కరుణ కుమార్ పర్యవేక్షణలో జరిగింది. టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐలు ఎం. మహేష్, కె. శివకుమార్, పోలీస్ కానిస్టేబుల్ రవి కుమార్‌తో పాటు భవానీనగర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ వివరాలను హైదరాబాద్ నగర కమిషనర్ టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు వెల్లడించారు.

మూడు పోలీస్ కమిషనరేట్ల మధ్య సమన్వయమే కీలకం



★ ప్రజలకు పోలీసు సేవల్లో పరిధుల సమస్యలు తలెత్తకూడదు



హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) :హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్‌ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేష్ మురళీధర్ భగవత్ మాట్లాడుతూ.. నగర భద్రత, ప్రజల రక్షణ కోసం హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మూడు పోలీస్ కమిషనరేట్లు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పోలీసుల సహాయం కోసం ప్రజలు ఏ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించినా కమిషనరేట్ పరిధుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కోకూడదని సూచించారు.

మూడు కమిషనరేట్ల అధికారులు, సిబ్బంది సమష్టి కృషి, అంకితభావంతో పనిచేస్తూ తెలంగాణ పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నగర భద్రత విషయంలో సమన్వయం, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ ప్రధానమని పేర్కొన్నారు.

ములుగులో జిల్లా స్థాయి జాతీయ యువజనోత్సవం విజయవంతం





చిత్రిక ప్రకటన

ములుగులో జిల్లా స్థాయి జాతీయ యువజనోత్సవం విజయవంతం:

వివిధ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు,150 మందికి పైగా విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం

జిల్లా స్థాయి విజేతలకు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. ధర్మానాయక్ కల్పించారు.

యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు, ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహించిన జిల్లా స్థాయి జాతీయ యువజనోత్సవం–2026 విజయవంతంగా ముగిసిందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. ధర్మానాయక్ తెలిపారు.జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ములుగు గిరిజన భవన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి జాతీయ యువజనోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన 150 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలోని సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడమే జాతీయ యువజనోత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత స్థాయికి ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

జిల్లా స్థాయిలో జానపద నృత్యాలు (ఫోక్ డ్యాన్స్), జానపద గీతాలు (ఫోక్ సాంగ్స్), చిత్రలేఖనం (పెయింటింగ్), కవితా రచన, వీధి నాటకాలు తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు వివరించారు. ఈ పోటీల కోసం 18 మంది న్యాయనిర్ణేతలను ఆహ్వానించినట్లు తెలిపారు.

వివిధ పోటీల్లో విజేతల వివరాలు:

జానపద నృత్యాల విభాగంలో ములుగు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల ప్రథమ స్థానం, జానపద గీతాల విభాగంలో బండారుపల్లి టీజీఎంఎస్ ప్రథమ స్థానంలో నిలిచింది. చిత్రలేఖనం విభాగంలో జాకారం టీజీఎస్ ప్రథమ స్థానం, బండారుపల్లి టీజీఆర్ఎస్ ద్వితీయ స్థానం సాధించాయి. కవితా రచన విభాగంలో వెంకటాపూర్ టీజీఎంఆర్‌జేసీ ప్రథమ స్థానం, బండారుపల్లి టీజీఆర్ఎస్‌జేసీ ద్వితీయ స్థానం సాధించాయి. వీధి నాటకాల విభాగంలో ములుగు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది.

వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు జ్ఞాపికలు అందజేసి అభినందించినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను తదుపరి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు ధర్మానాయక్ వెల్లడించారు. యువత తమలోని ప్రతిభను నిరంతరం మెరుగుపరుచుకుంటూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : వివిధ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు, 150 మందికి పైగా విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యంజిల్లా స్థాయి విజేతలకు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. ధర్మానాయక్ కల్పించారు.యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు, ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహించిన జిల్లా స్థాయి జాతీయ యువజనోత్సవం--2026 విజయవంతంగా ముగిసిందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. ధర్మానాయక్ తెలిపారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ములుగు గిరిజన భవన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి జాతీయ యువజనోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన 150 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలోని సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడమే జాతీయ యువజనోత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత స్థాయికి ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.జిల్లా స్థాయిలో జానపద నృత్యాలు (ఫోక్ డ్యాన్స్), జానపద గీతాలు (ఫోక్ సాంగ్స్), చిత్రలేఖనం (పెయింటింగ్), కవితా రచన, వీధి నాటకాలు తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు వివరించారు. ఈ పోటీల కోసం 18 మంది న్యాయనిర్ణేతలను ఆహ్వానించినట్లు తెలిపారు.

సాక్షులకు అనుకూలంగా వ్యవహరించేందుకు రూ.1.50 లక్షల లంచం.. ఏసీబీ వలలో పబ్లిక్ ప్రాసిక్యూటర్!

★ప్రైవేట్ వ్యక్తి ద్వారా లంచం స్వీకరిస్తుండగా ఇద్దరి అరెస్ట్

★రూ.2 లక్షలు డిమాండ్ చేసి.. రూ.1.50 లక్షలకు తగ్గించినట్లు ఏసీబీ వెల్లడి



హైదరాబాద్: క్రైమ్ బ్యూరో, నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) :కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులో సాక్షులను ప్రభావితం చేసి, నిందితులకు అనుకూలంగా వ్యవహరించేందుకు లం చం తీసుకుంటున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో పా టు మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రైవేట్ వ్యక్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ కోర్టులో పదవీకాల ప్రాతిపదికన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న దొంకెన రవీందర్ (58), ప్రైవేట్ వ్యక్తి రెడ్డి రాజుల రాజయ్యను కరీంనగర్ ఏసీబీ బృందం బుధవారం అరెస్టు చేసింది.ఏసీబీ అధికారులు వివరాల ప్రకారం.. ధర్మారం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 12/2023 కేసు కో ర్టులో విచారణలో ఉంది. ఈ కేసులో నిం దితులకు అనుకూలంగా సాక్షులను విచారణకు సిద్ధం చేయడం, కేసు నిర్దోషిగా ముగిసేలా సహకరించేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ ఫిర్యాదుదారుడిని లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తొలుత రూ.2 లక్షలు అడిగి, ఫిర్యాదుదారుడి అభ్యర్థన మేరకు రూ.1.50 లక్షలకు తగ్గించినట్లు ఏసీబీ తెలి పింది.ఈ మొత్తాన్ని మధ్యవర్తి రాజయ్య ద్వారా అందజేస్తుండగా, పెద్దపల్లి పట్టణంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నివాసంలో కరీంనగర్ ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకు న్నారు. రాజయ్య ధరించిన ప్యాంటు ఎడమవైపు జేబులో నుంచి రూ.1.50 లక్షల లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. రసాయన పరీక్షల్లో రాజయ్య రెండు చేతుల వేళ్లకు సంబంధించిన పరీక్షలు సానుకూల ఫలితాలు ఇచ్చినట్లు ఏసీబీ వెల్లడించింది.ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన అధికారులు, కరీంనగర్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజ రుపర చనున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని, ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా వెల్లడించడం లేదని పేర్కొన్నారు.

●లంచం అడిగితే 1064కు ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను రహస్యంగా ఉంచుతామని ఏసీబీ వెల్లడించింది.

విద్యార్థుల్లో ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించాలి

★ ములుగు ఆర్డీవో కృష్ణవేణి





ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) :విద్యార్థుల్లో ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించాలని ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల (ఈ ఎల్ సి ం) ఆధ్వర్యంలో బుధవారం ములుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఆర్డీవో కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 10 మండలాల పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాధ్యతాయుత పౌరులుగా ఎదగడంతో పాటు ఎన్నికల ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు ప్రాధాన్యత అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఓటరు జాబితా తయారీ, సవరణలు, ఈవీఎంలు, వీవీప్యాట్, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై క్విజ్ పోటీల ద్వారా విద్యార్థుల అవగాహనను పరీక్షించారు.

పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధికారులు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ భవిష్యత్తులోనూ ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా ఎన్నికల అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆర్డీవో తెలిపారు.

ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, మండల విద్యాధికారి వజ్జ తిరుపతి, డిప్యూటీ తహసీల్దార్ నితీష్, ఎన్నికల అధికారులు, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రితో పాటే రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించాలి

★ నవంబర్ 19న సిద్దిపేటలో పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

★ గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు నిర్వహించాలి

★ ప్రతి కుటుంబం నుంచి బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలతో దరఖాస్తులు సేకరించాలి

★ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) :రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించే సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఒకేసారి ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేపరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, నవంబర్ 19న సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డులో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబం నుంచి బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలతో కూడిన దరఖాస్తులను సేకరించాలని ఆదేశించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన ఏ కుటుంబం కూడా పథకానికి దూరం కాకుండా చూడాలని స్పష్టం చేశారు.పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, ప్రత్యేక శిబిరాల వివరాలను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సీపీఓ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల పేరు చెప్పేడానికే అధికారులకు తడబాటు..

గుర్తింపు పత్రాలు పరిశీలించే తీరిక లేదా?

- ఎంఈఓ నోట ఒక పేరు.. పాఠశాల బోర్డుపై మరో పేరు.. విద్యాశాఖలో అసలు రికార్డులు ఏమయ్యాయి?
- యాజమాన్యం చెప్పిందే వేదమా? అధికారుల ధ్రువీకరణ ఎక్కడ? క్షేత్రస్థాయి పరిశీలన ఏమైనట్లు?
- పేరు మారిందా? పాఠశాల మారిందా? అనుమతులు లేకుండానే మరో పేరుతో నిర్వహణ సాగుతోందా?
- ప్రజలు ప్రశ్నిస్తే మౌనం.. యాజమాన్యాన్ని అడిగితే సమాధానం లేదా? అధికారుల బాధ్యత ఇదేనా?
- పాఠశాల గుర్తింపుపై స్పష్టత ఇవ్వలేని విద్యాశాఖ.. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఎలా ఇస్తుంది?
- రికార్డుల్లో ఏ పేరు ఉందో చెప్పలేని అధికారులు.. తనిఖీలు మాత్రం చేస్తున్నామంటారా?
- ఎంఈఓ ఇచ్చిన సమాచారం నిజమేనా? తప్పైతే బాధ్యత ఎవరిది? జిల్లా విద్యాశాఖ అధికారి ఎందుకు మౌనం?
- గుర్తింపు ఒక పేరుతో.. ప్రచారం మరో పేరుతో సాగుతోందా? నిబంధనలను పట్టించుకునేదెవరు?
- పాఠశాల పేర్ల గందరగోళంపై అధికారుల నిర్లక్ష్యమా? బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నమా?
- చిన్నారుల భద్రత కంటే యాజమాన్య సౌకర్యాలే ముఖ్యమా? విద్యాశాఖ పర్యవేక్షణ ఎక్కడ?
- సమాధానం చెప్పాల్సిన అధికారులు మౌనవ్రతం.. ప్రశ్నించే ప్రజలకు మాత్రం ఎదురుచూపులేనా?





కుత్బుల్లాపూర్, నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : ఒక పాఠశాల.. రెండు పేర్లు! రికార్డుల్లో ఒక పేరు.. క్షేత్రస్థాయిలో మరో పేరు! అధికారులను అడిగితే ఒక సమాధానం.. పాఠశాల వద్దకు వెళ్తే కనిపించేది మరో వ్యవహారం! అసలు ఈ పాఠశాల ఏ పేరుతో కొనసాగుతోంది? ఎవరి అనుమతులతో నిర్వహిస్తున్నారు? విద్యాశాఖ రికార్డుల్లో నమోదైన పేరు ఒకటైతే, పాఠశాల బోర్డుపై మరో పేరు ఎందుకు దర్శనమిస్తోంది? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన విద్యాశాఖ అధికారులు మాత్రం మౌనం వహిస్తు ండటంతో అనుమానాలు మరింత పెరుగుతున్నాయి.

కుత్బుల్లాపూర్ శ్రీకృష్ణ నగర్‌లోని రేడియంట్ హైస్కూల్ వ్యవహారం ఇప్పుడు విద్యాశాఖ అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. పాఠ శాల పేరు గురించి మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించగా 'శ్రీ విజ్ఞాన్ విద్యానికేతన్' అని సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం 'రేడియంట్ హైస్కూల్' పేరుతో పాఠశాల
కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది.

పేరు ఒకటి.. నిర్వహణ మరొకటి.. అసలు నిజం ఏది?

ఒక విద్యాసంస్థకు అధికారిక గుర్తింపు ఏ పేరుతో ఉంది? పేరు మార్పు జరిగితే అందుకు విద్యాశాఖ అనుమతి తీసుకున్నారా? గుర్తింపు పత్రాల్లో ఒక పేరు, పాఠశాల ప్రచారంలో మరో పేరు ఉండటానికి కారణమేమిటి? విద్యార్థుల ప్రవేశ రికార్డులు, బోనఫైడ్ ధ్రువపత్రాలు, ఇతర విద్యా పత్రాల్లో ఏ పేరు ఉపయోగిస్తున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. పాఠశాల పేరు అనేది కేవలం బోర్డుపై రాసే అక్షరాల వ్యవహారం కాదు. అది విద్యార్థుల విద్యా భవిష్యత్తు, గుర్తింపు, అధికారిక ధ్రువపత్రాలతో ముడిపడి ఉన్న అంశం. అలాంటప్పుడు పేరు విషయంలోనే ఇంతటి గందరగోళం ఎందుకు నెలకొంది?

ఎంఈఓకు సమాచారం ఇచ్చినా స్పందన ఏది?

పాఠశాల పేర్లలో ఉన్న వ్యత్యాసంపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పష్టమైన సమాధానం లభించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎం ఈఓ ఇచ్చిన సమాచారం ఏ రికార్డుల ఆధారంగా ఉంది? స్వయంగా పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారా? యాజమాన్యం చెప్పిన పేరునే అధి కారిక సమాచారంగా అందించారా? అన్నది వెల్లడ ించాలి.ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అధికారులు మౌనం వహిస్తే ఆ మౌనానికి అర్థమేమిటి? ప్రభుత్వ ఉద్యోగం అంటే కేవలం కార్యా లయానికి వచ్చి విధులు నిర్వహించడమేనా? ప్రజలకు జవాబుదారీతనం లేదా? పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత ఉన్న అధికారులు కనీస వివరాలను కూడా స్పష్టం చేయకపోవడం విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తోంది.

యాజమాన్యానికి ఒక నిబంధనా? అధికారులకు మరో నిబంధనా?

పాఠశాల గుర్తింపు, పేరు మార్పు, భవన అనుమతులు, అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రాలు వంటి అంశాలపై విద్యాశాఖ అధికారులు సమగ్రంగా పరిశీలించాలి. పేరు విషయంలోనే స్పష్టత రానప్పుడు మిగిలిన అనుమతులు, ధ్రువపత్రాల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు నిబంధనల ప్రకారం ఉన్నాయా? నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లయితే వాటికి అనుమతులు ఉన్నాయా? తరగతి గదుల్లో విద్యార్థుల భద్రతకు అవసరమైన ప్రమాణాలు పాటిస్తున్నారా? ఈ అంశాలపై సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలి.

విద్యాశాఖ మౌనం వెనుక కారణమేమిటి?

ఒక పాఠశాల పేరు విషయంలోనే స్పష్టత ఇవ్వలేని పరిస్థితి ఎందుకు వచ్చింది? అధికారులకు సమాచారం అందించినా స్పందన ఎందుకు లేదు? పా ఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించేందుకు అధికారులు వెనుకడుగు వేస్తున్నారా? లేక రికార్డుల పరిశీలనకే సమయం కేటాయించడం లేదా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ఎంఈఓ స్థాయి నుంచి జిల్లా విద్యాశాఖ అధికారి వరకు ఈ వ్యవహారంపై స్పష్టమైన సమాధానం రావాల్సి ఉంది. ప్రజలకు వివరాలు చెప్పకుండా మౌనంగా ఉండటం సమస్యకు పరిష్కారం కాదు. అధికారుల మౌనం అనుమానాలకు మరింత ఆస్కారం కల్పిస్తోంది.

డీఈఓ సమాధానం చెప్పాలి.. రికార్డులు బహిర్గతం చేయాలి!

జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి శ్రీకృష్ణ నగర్‌లోని పాఠశాలపై సమగ్ర విచారణ జరిపించాలి. అధికారిక గుర్తింపు పొందిన పాఠశాల పేరు, గుర్తింపు సంఖ్య, గుర్తింపు ధ్రువపత్రం, పేరు మార్పునకు సంబంధించిన అనుమతి ఉత్తర్వులు, భవన అనుమతులు, అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రాలను పరిశీలించాలి. ఎంఈఓ ఇచ్చిన సమాచారం ఏ అధికారిక ఆధారాలపై ఇచ్చారో ప్రజలకు తెలియజ ేయాలి.ఒకవేళ పాఠశాల నిర్వహణలో నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అధికారులు ఇచ్చిన సమాచారం తప్పుగా తేలితే అందుకు బాధ్యత వహించాల్సిందే.

పేర్ల గందరగోళానికి తెరదించేదెవరు?

పాఠశాల పేరు ఒకటి.. నిర్వహణ మరో పేరుతో సాగుతున్నట్లు కనిపిస్తున్న ఈ వ్యవహారంలో అసలు నిజం ఏమిటో బయటపడాలి. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశంపై విద్యాశాఖ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం తగదు. యాజమాన్యం చెప్పేది వినడమే కాకుండా రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి వాస్తవాలను వెల్లడించాలి.

పేరు విషయంలోనే సమాధానం చెప్పలేని విద్యాశాఖ.. చిన్నారుల భద్రతకు మాత్రం పూర్తి బాధ్యత తీసుకుంటుందా? ఒక పాఠశాల.. రెండు పేర్లు.. అధికారుల మౌనం! ఈ గందరగోళానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎప్పుడు తెరదించుతారో
వేచి చూడాలి!

గంట వ్యవధిలోనే తప్పిపోయిన చిన్నారి ఆచూకీ..

తల్లిదండ్రులకు అప్పగించిన అత్తాపూర్ పోలీసులు!

- నవ్ నెంబర్ ప్రాంతంలో ఒంటరిగా కనిపించిన నాలుగేళ్ల బాలిక.. వాట్సాప్ గ్రూపుల ద్వారా తల్లిదండ్రులను గుర్తించిన పోలీసులు
- సకాలంలో స్పందించి చిన్నారిని క్షేమంగా అప్పగించిన పెట్రోలింగ్ సిబ్బంది.. పోలీసులకు కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు







హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : తప్పిపోయిన నాలుగేళ్ల చిన్నారిని అత్తాపూర్ పోలీసులు గంట వ్యవధిలోనే గుర్తించి సురక్షితంగా తల్లి దండ్రులకు అప్పగించారు. పోలీసుల అప్రమత్తత, సమయస్ఫూర్తితో చిన్నారి క్షేమంగా కుటుంబానికి చేరడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్‌బాగ్‌కు చెందిన షేక్ సద్దాం, విజూదా ఖాతూన్ దంపతుల నాలుగేళ్ల కుమార్తె సబ్రీన్ ఖాతూన్ నవంబర్ 18న ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య ఇంటి పరిసరాల్లో ఆడుకుంటూ కనిపించకుండా పోయింది. చిన్నారి కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బహదూర్‌పుర పోలీసులను ఆశ్రయించారు.ఇదే సమయంలో అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పెట్రోలింగ్ సిబ్బంది విధుల్లో భాగంగా నవ్ నెంబర్ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తుండగా, ఓ హోటల్ వద్ద చిన్నారి ఒంటరిగా ఉండటాన్ని గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బాలికను అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్యకు అప్పగించారు.చిన్నారికి ఆహారం అందించి జాగ్రత్తగా సంరక్షించిన పోలీసులు.. ఆమె ఫొటో, వివరాలను పోలీస్ వాట్సాప్ గ్రూపుల్లో పంపించారు. దీంతో బాలిక బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్‌బాగ్‌కు చెందినదిగా గుర్తించారు.వెంటనే బహదూర్‌పుర పోలీసులకు, చిన్నారి తల్లిదండ్రులకు సమాచారం అందించి అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. మధ్యాహ్నం 12.30 గంటలకల్లా చిన్నారి సబ్రీన్ ఖాతూన్‌ను తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు.తప్పిపోయిన తమ కుమార్తెను గంట వ్యవధిలోనే గుర్తించి క్షేమంగా అప్పగించిన అత్తాపూర్ పోలీసులకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్యతో పాటు పెట్రోలింగ్ సిబ్బంది
అప్రమత్తతను అభినందించారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు అరోబిందో ఫార్మా ఫౌండేషన్ రూ.కోటి విరాళం



- పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి ఆర్థిక సాయం



హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : మంచిరేవులలోని యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ మౌలిక వసతుల అభివృద్ధికి అరోబిందో ఫార్మా ఫౌండేషన్ రూ .కోటి విరాళం ను బుధవారం డిజిపి సి. వి. ఆనంద్‌కు చెక్కును అందజేశారు.
అరోబిందో ఫార్మా లిమిటెడ్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, అరోబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి తరపున ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ ఎస్. సదానంద రెడ్డి, అరోబిందో ఫార్మా లిమిటెడ్ కార్పొరేట్ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.ఎస్.ఆర్. రావు ఈ చెక్కును డిజిపి కి అందించారు.
ఈ విరాళం అందించడంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేక చొరవ చూపారు. ఫౌండేషన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, విరాళం అందేలా కృషి చేశారు.పాఠశాలలో మెరుగైన విద్యా సదుపాయాల కల్పన, మౌలిక వసతుల బలోపేతం, విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సమగ్ర అభివృద్ధికి అవసరమైన అవకాశాలను కల్పించేందుకు ఈ ఆర్థిక సాయం దోహదపడనుంది.ఈ కార్యక్రమంలో డిజిపి సి. వి. ఆనంద్, మహిళా భద్రతా విభాగం డిజి సౌమ్య మిశ్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, ఏడీజీ (శాంతిభద్రతలు) అకున్ సబర్వాల్ తోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అక్రమ షెడ్డుపై కూల్చివేత డ్రామా!

- జేసీబీతో వెళ్లి.. యజమానితో ముచ్చట్లా?
- కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై అనుమానాలు.. ఆరున్నర గంటల గడువు వెనుక మతలబేంటి?
- ఎల్లమ్మబండ, చంద్రమ్మ నగర్‌లో భారీ కమర్షియల్ షెడ్డుపై చర్యలు.. అధికారుల ముందే యజమాని చేతుల మీదుగా తొలగింపు
- జేసీబీ తీసుకొచ్చి పక్కన పెట్టారా? అక్రమ నిర్మాణంపై కఠిన చర్యల మాటలు.. చివరకు యజమానికే షెడ్డు విప్పుకునే అవకాశం!







కూకట్‌పల్లి : నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి జోన్ పరిధిలోని ఎల్లమ్మబండ, చంద్రమ్మ నగర్‌లో అక్రమ షెడ్డుల కూల్చివేతల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భారీ కమర్షియల్ షెడ్డును తొలగించేందుకు టౌన్ ప్లానింగ్, ప్రత్యేక కార్యాచరణ బృందం అధికారులు జేసీబీతో వెళ్లినా.. చివరకు షెడ్డును యజమాని తన సిబ్బందితో విప్పుకోవడం, అధికారులు చూస్తూ ఉండిపోవడం స్థానికుల్లో అనేక ప్రశ్నలకు తావిస్తోంది.

జేసీబీ వచ్చినా.. కూల్చివేత ఎక్కడ?

మంగళవారం ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో కూకట్‌పల్లి జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులు షెడ్డును తొలగించేందుకు అక్కడికి చేరుకున్నారు. అయితే షెడ్డుకు సంబంధించిన యజమాని జానకిరామయ్య అధికారులకు సహకరించకుండా, ఉన్నతాధికారులకు ఫోన్ చేయాలని, లేదంటే వారి నంబర్లు ఇవ్వాలని కోరుతూ కొంతసేపు అడ్డుకున్నట్లు సమాచారం.అధికారులు తమ సిబ్బందితో కలిసి రేకుల షెడ్డును తొలగించేందుకు ప్రయత్నించగా.. తానే షెడ్డును తొలగించుకుంటానని యజమాని చెప్పినట్లు తెలుస్తోంది. దీనికి స్పందించిన టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి.. పాత పరిచయం కారణంగా అంగీకరిస్తున్నానని, లేదంటే మొత్తం తొలగించేవాడినని వ్యాఖ్యానించినట్లు
సమాచారం.

ఇన్ఛార్జి ఏసీపీ రాకతో మళ్లీ హడావుడి

కూల్చివేత ప్రక్రియలో సమయం గడుస్తుండటంతో ఇన్ఛార్జి ఏసీపీ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. షెడ్డును పూర్తిగా తొలగించాల్సిందేనని పట్టుబట్టినట్లు సమాచారం. షెడ్డుకు అనుసంధానంగా ఉన్న జెప్టో గోదాములోని ఉద్యోగులను బయటకు పిలిపించిన మహిళా అధికారి.. కొంతసేపు యజమానితో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.అయితే, ఆ తర్వాత పరిస్థితి ఒక్కసారిగా మారి పోయింది. అప్పటి వరకు హడావుడిగా కనిపించిన అధికారులు ప్రశాంతంగా ఉండగా.. జేసీబీ మాత్రం షెడ్డును తొలగించే పనిలో కనిపించలేదు. షెడ్డును యజమాని తన సిబ్బందితోనే విప్పుకోవడం ప్రారంభించినట్లు ప్రత్యక్షంగా చూసినవారు చెబుతున్నారు.

ఆరున్నర గంటల గడువు.. అధికారుల తీరుపై ప్రశ్నలు!

ఉదయం 11.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుమారు ఆరున్నర గంటల పాటు షెడ్డును తొలగించుకునేందుకు సమయం ఇచ్చినట్లు



తెలుస్తోంది. అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిన అధికారులు.. యజమాని తన సిబ్బందితో షెడ్డును విప్పుకునే వరకు ఎందుకు వేచి చూశారన్న ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికా రులు.. జేసీబీతో వెళ్లి కూడా యజమానితో చర్చలకే పరిమితమయ్యారా? నిబంధనల ప్రకారం కూల్చివేతకు వచ్చిన అధికారులు తమ పనిని ఎందుకు పూర్తిస్థాయిలో నిర్వహించలేదు? యజమాని స్వయంగా తొలగించుకుంటానని చెప్పినందుకు ఇంత సమయం ఇవ్వడం వెనుక కారణాలేమిటి? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

అక్రమ షెడ్డుపై చర్యలు.. కానీ అనుమానాలకు తావెందుకు?

ఎలాంటి అనుమతులు లేకుండా భారీ కమర్షియల్ షెడ్డును నిర్మించి లక్షల రూపాయల అద్దె ఆదాయం పొందుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో అధికారులు అక్కడికి వెళ్లినట్లు సమాచారం. అయితే షెడ్డును పూర్తిగా తొలగించాల్సిన సమయంలో జరిగిన పరిణా మాలు.. అధికారుల చర్యలపై



భిన్నమైన అభిప్రా యాలకు కారణమయ్యాయి.అక్రమ నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిన అధికారులు.. యజ మాని తనంతట తానే షెడ్డును విప్పుకుంటానంటే అంగీకరించడం, జేసీబీని ఉపయోగించకుండా ఉండటం, గంటల తరబడి సమయం ఇవ్వడం వంటి అంశాలపై స్పష్టత అవసరమని స్థానికులు అభిప్రా యపడుతున్నారు.అక్రమ నిర్మాణంపై చర్యలు తీసు కోవడం ఒకవైపు.. ఆ చర్యలు పారదర్శకంగా, నిబ ంధనల ప్రకారం జరిగాయా లేదా అన్నది మరోవైపు. కూకట్‌పల్లి జోన్‌లో జరిగిన ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, కూల్చివేత ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తే అనుమానాలకు తెరపడే అవకాశం ఉంది.అక్రమ షెడ్డుపై చర్యలు తీసుకున్నారా? లేక యజమాని తనంతట తానే తొలగించుకునే వరకు అధికారులు వేచి చూశారా? కూకట్‌పల్లి జోన్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే!



రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సర్పంచ్!

- రూ.30 లక్షల నుంచి రూ.13 లక్షలకు బేరం కుదుర్చుకున్నట్లు ఆరోపణలు
- గ్రానైట్ క్వారీలకు ఇబ్బందులు లేకుండా చూస్తానంటూ డిమాండ్

హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) : లంచం తీసుకుంటూ మహబూబాబాద్ జిల్లా సర్పంచ్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. సీరోల్ మండలం మోదుగుగడ్డ తండా సర్పంచ్ ధారావత్ వీరు, ఖమ్మంలోని ఫిర్యాదుదారుడి కార్యాలయంలో రూ.2 లక్షలు లంచంగా స్వీకరిస్తుండగా వరంగల్ ఏసీబీ బృందం బుధవారం వలపన్ని పట్టుకుంది. మొత్తం రూ.13 లక్షల లంచం డిమాండ్‌లో మొదటి విడతగా ఈ నగదును తీసుకుంటున్నట్లు ఏసీబీ వెల్లడించింది.

ఏసీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం.. షరదా స్టోనెక్స్, ప్రీమియర్ గ్రానైట్స్, రాసి గ్రానైట్స్ సంస్థలకు చెందిన క్వారీ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, వాటి వ్యాపార నిర్వహణ సజావుగా సాగేలా అధికారికంగా సహకరిస్తానని సర్పంచ్ వీరు లంచం డిమాండ్ చేసినట్లు



ఆరోపణలు ఉన్నాయి. తొలుత రూ.30 లక్షలు డిమాండ్ చేసి, అనంతరం ఆ మొత్తాన్ని రూ.13 లక్షలకు తగ్గించినట్లు ఏసీబీ తెలిపింది.ఈ క్రమంలో ఫిర్యాదుదారుడి కార్యాలయంలో రూ.2 లక్షలు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ట్రాప్ సమయంలో లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అధికార హోదాను దుర్వినియోగం చేసి అక్రమ ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించినట్లు ఏసీబీ పేర్కొంది.నిందితుడిని అరెస్టు చేసి వరంగల్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా వెల్లడించలేదు.

లంచం అడిగితే 1064కు ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ ఉద్యోగి లేదా ప్రజాప్రతినిధి లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు రహస్యంగా ఉంచుతామని
ఏసీబీ వెల్లడించింది.

లావుపొట్టను ఇట్టే తగ్గించే ఈ డ్రింక్ గురించి మీకు తెలుసా..?

చాలామంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. కొందరికి ఊబకాయం లేకపోయినా కేవలం లావుపొట్టతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లావుపొట్ట కారణంగా కుదురుగా కూర్చోవాలన్నా, వంగాలన్నా కష్టంగా ఉంటుంది. ఇలాంటి వారు పొట్ట తగ్గించుకోవడానికి నానా తిప్పలు పడుతుంటారు. రకరకాల పద్ధతులను పాటిస్తుంటారు. అయినా ఫలితం లేక విసిగిపోతారు. కానీ ఈ డ్రింక్ రోజుకు రెండుసార్లు తాగితే మీ పొట్ట ఇట్టే కరిగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ డ్రింక్ ఏమిటి..? దాన్ని ఎలా తయారు చేసుకోవాలి..? తదితర వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..తయారీ ఇలా..ఒక స్పూన్ అల్లం పేస్టు, రెండు అంగుళాల దాల్చిన చెక్క, ఒక నిమ్మకాయ, అర స్పూన్ మిరియాలతో ఈ స్పెషల్ డ్రింక్‌ను తయారు

చేసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక గిన్నె పెట్టుకోవాలి. అందులో రెండు గ్లాసులు నీళ్లు పోయాలి. తర్వాత అందులో అల్లం పేస్టు, దాల్చిన చెక్క, స్పూన్ మిరియాలు కచ్చాపచ్చాగా దంచుకుని కలుపుకోవాలి. తర్వాత నిమ్మకాయలో సగాన్ని నాలుగు ముక్కలుగా కోసి అందులో వేసుకోవాలి.ఈ మిశ్రమాన్ని ఓ పది నిమిషాలపాటు మరిగించుకోవాలి. ఆ తర్వాత ఈ నీటిని వడకట్టి పాత్రలోకి తీసుకోవాలి.

సంపాదకీయం

మైక్రోసాఫ్ట్ సేవల్లో సాంకేతిక అంతరాయం..
డిజిటల్ ప్రపంచానికి హెచ్చరిక



ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగదారులు ఆధారపడుతున్న మైక్రోసాఫ్ట్ సేవల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం డిజిటల్ వ్యవస్థల విశ్వసనీయతపై మరోసారి చర్చకు దారితీసింది. నిత్య జీవితంలో భాగంగా మారిన ఈ సేవల్లో అంతరాయం ఏర్పడితే వ్యక్తిగత వినియోగదారుల నుంచి పెద్ద పెద్ద సంస్థల వరకు తీవ్ర ప్రభావం పడుతుందనేది తాజా ఘటనతో స్పష్టమైంది. కార్యాలయ పనులు, సమాచార మార్పిడి, ఆన్‌లైన్ సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలు ఇలా అనేక రంగాలు డిజిటల్ సేవలపైనే ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక లోపాలు ఏర్పడటం సాధారణ సమస్యగా చూడలేం.మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచస్థాయి సంస్థల సేవల్లో అంతరాయం ఏర్పడితే దాని ప్రభావం ఒక్క దేశానికే పరిమితం కాకుండా అనేక దేశాల్లోని వినియోగదారులకు చేరుతుంది. ఉద్యోగులు తమ విధులను నిర్వహించలేకపోవడం, సంస్థల మధ్య సమాచార ప్రసారం నిలిచిపోవడం, సమావేశాలు వాయిదా పడటం, కీలకమైన పనులు ఆలస్యం కావడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. డిజిటల్ వ్యవస్థలపై అతిగా ఆధారపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి అంతరాయాలు ఆర్థిక కార్యకలాపాలపైనా ప్రభావం చూపే అవకాశముంది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా దాని నిర్వహణలో అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ అంతే కీలకం.ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగదారులు ఆధారపడుతున్న మైక్రోసాఫ్ట్ సేవల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం డిజిటల్ వ్యవస్థల విశ్వసనీయతపై మరోసారి చర్చకు దారితీసింది. నిత్య జీవితంలో భాగంగా మారిన ఈ సేవల్లో అంతరాయం ఏర్పడితే వ్యక్తిగత వినియోగదారుల నుంచి పెద్ద పెద్ద సంస్థల వరకు తీవ్ర ప్రభావం పడుతుందనేది తాజా ఘటనతో స్పష్టమైంది. కార్యాలయ పనులు, సమాచార మార్పిడి, ఆన్‌లైన్ సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలు ఇలా అనేక రంగాలు డిజిటల్ సేవలపైనే ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక లోపాలు ఏర్పడటం సాధారణ సమస్యగా చూడలేం.మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచస్థాయి సంస్థల సేవల్లో అంతరాయం ఏర్పడితే దాని ప్రభావం ఒక్క దేశానికే పరిమితం కాకుండా అనేక దేశాల్లోని వినియోగదారులకు చేరుతుంది. ఉద్యోగులు తమ విధులను నిర్వహించలేకపోవడం, సంస్థల మధ్య సమాచార ప్రసారం నిలిచిపోవడం, సమావేశాలు వాయిదా పడటం, కీలకమైన పనులు ఆలస్యం కావడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. డిజిటల్ వ్యవస్థలపై అతిగా ఆధారపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి అంతరాయాలు ఆర్థిక కార్యకలాపాలపైనా ప్రభావం చూపే అవకాశముంది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా దాని నిర్వహణలో అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ అంతే కీలకం.అంతరాయం ఏర్పడినప్పుడు దాని ప్రభావాన్ని తగ్గించేందుకు సంస్థలు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఒకే సాంకేతిక వ్యవస్థపై ఆధారపడటం వల్ల సమస్య తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయం లేక పనులు నిలిచిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే సమాచార భద్రత, ప్రత్యామ్నాయ సర్వర్లు, ఇతర సమాచార మార్పిడి మార్గాలు, అత్యవసర సేవల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు అవసరం. సాంకేతిక లోపాలు పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా వాటి ప్రభావాన్ని తగ్గించుకోవడం మాత్రం ప్రణాళికాబద్ధమైన చర్యలతో సాధ్యమవుతుంది.డిజిటల్ సేవలు అందించే సంస్థలు తమ వ్యవస్థలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, కొత్త మార్పులు చేపట్టే ముందు సమగ్ర పరీక్షలు నిర్వహించాలి. వినియోగదారులకు సేవల్లో అంతరాయం ఏర్పడినప్పుడు సమస్యకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా వెల్లడించాలి. లోపం ఎక్కడ ఏర్పడింది, దాన్ని ఎలా పరిష్కరిస్తున్నారు, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఏ చర్యలు తీసుకుంటున్నారు అనే విషయాలను తెలియజేయడం సంస్థల బాధ్యత. వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి సేవల నాణ్యతతో పాటు జవాబుదారీతనం కూడా అవసరం.భారత్ కూడా డిజిటల్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, విద్య, వైద్యం, రవాణా, వ్యాపార రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమవుతోంది. ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రజలకు సౌకర్యాలు పెరుగుతున్నాయి. అయితే, కీలకమైన వ్యవస్థలు విదేశీ సాంకేతిక సంస్థలపై ఎక్కువగా ఆధారపడటం వల్ల భవిష్యత్తులో సమస్యలు ఎదురయ్యే అవకాశాలను కూడా గుర్తించాలి. డిజిటల్ సేవలు నిలిచిపోయినప్పుడు ప్రజలకు అవసరమైన సేవలు అందకుండా పోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉండాలి.ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, ఆసుపత్రులు, విమానయాన సంస్థలు, విద్యాసంస్థలు తమ కీలక సమాచారాన్ని భద్రంగా నిల్వ చేసుకోవడంతో పాటు అవసరమైనప్పుడు వినియోగించుకునే ప్రత్యామ్నాయ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేని పరిస్థితుల్లోనూ అత్యవసర కార్యకలాపాలు కొనసాగించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలి. సమాచారాన్ని ఒకే వేదికలో భద్రపరచడం కాకుండా అవసరమైన చోట ఇతర వ్యవస్థలకు మారే వెసులుబాటు ఉండాలి. దీనివల్ల సాంకేతిక సమస్యలు ఏర్పడినా పూర్తిస్థాయిలో సేవలు నిలిచిపోయే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.అదే సమయంలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. మన అవసరాలకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్, డిజిటల్ సేవలు రూపొందించుకోవడం, వాటి నిర్వహణకు నిపుణులను తయారు చేయడం, సమాచార భద్రతకు పటిష్టమైన విధానాలను అమలు చేయడం కీలకం. విదేశీ సంస్థల సేవలను వినియోగించుకోవడంలో తప్పులేదు. కానీ వాటిపై పూర్తిగా ఆధారపడకుండా స్వతంత్రంగా కీలక సేవలను నిర్వహించగల సామర్థ్యం దేశానికి ఉండాలి. సాంకేతిక రంగంలో స్వావలంబన సాధించడం దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనకరం.డిజిటల్ విప్లవం ప్రజల జీవితాలను సులభతరం చేస్తోంది. అయితే సాంకేతిక సౌకర్యాల విస్తరణతో పాటు వాటి వల్ల ఎదురయ్యే ప్రమాదాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం కూడా అవసరం. మైక్రోసాఫ్ట్ సేవల్లో ఏర్పడిన అంతరాయం ఒక సంస్థ సమస్యగా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ వ్యవస్థలపై ఆధారపడుతున్న తీరుకు హెచ్చరికగా భావించాలి. సాంకేతికతను స్వీకరించడమే కాకుండా, సంక్షోభ సమయంలోనూ వ్యవస్థలు పనిచేసేలా బలమైన ప్రత్యామ్నాయాలను నిర్మించుకోవాలి. డిజిటల్ పురోగతి అంటే వేగం, సౌకర్యం మాత్రమే కాదు.. అంతరాయాలను తట్టుకునే సామర్థ్యం, భద్రత, విశ్వసనీయత కూడా. ఈ పాఠాన్ని ప్రభుత్వాలు, సంస్థలు, సాంకేతిక రంగం గుర్తించి భవిష్యత్తుకు సిద్ధపడాలి.

సోనియా ఆత్మకథతో రాజకీయ ప్రకంపనలు

రాజకీయ నాయకుల జీవిత చరిత్రలు, ఆత్మకథలు కేవలం వ్యక్తిగత అనుభవాల సమాహారంగా మాత్రమే మిగలవు. అవి సమకాలీన రాజకీయ చరిత్రను, అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలను, ఎదుర్కొన్న సంక్షోభాలను, రాజకీయ సంబంధాలను మరోసారి చర్చకు తీసుకువస్తాయి. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ రాసిన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఇప్పుడు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారడం ఇందుకు నిదర్శనం. పుస్తకంలోని అంశాల కంటే అందులో ప్రస్తావించిన విషయాలు, ప్రస్తావించని అంశాలు రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలకు కారణమవుతున్నాయి.సోనియా గాంధీ రాజకీయ జీవితం దేశ రాజకీయాల్లో కీలకమైన మలుపులతో ముడిపడి ఉంది. నెహ్రూగాంధీ కుటుంబంలోకి అడుగుపెట్టిన ఆమె, ఇందిరాగాంధీ హత్య, రాజీవ్ గాంధీ మరణం వంటి విషాదాలను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకత్వ బాధ్యతలు చేపట్టి పార్టీని అనేక రాజకీయ సంక్షోభాల నుంచి గట్టెక్కించే ప్రయత్నం చేశారు. యూపీఏ ప్రభుత్వాల ఏర్పాటులోనూ, జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ పాత్రను నిలబెట్టడంలోనూ ఆమె కీలకంగా వ్యవహరించారు. అందువల్ల ఆమె ఆత్మకథలోని ప్రతి అంశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకోవడం సహజం.**ఆత్మకథ.. రాజకీయ చర్చలకు వేదిక**ఆత్మకథ విడుదలైన తర్వాత దేశంలోని వివిధ రాజకీయ పార్టీల నుంచి భిన్నమైన స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ జీవిత ప్రయాణాన్ని, కుటుంబం ఎదుర్కొన్న విషాదాలను, రాజకీయంగా ఆమె ఎదుర్కొన్న సవాళ్లను ప్రస్తావిస్తుండగా, ప్రత్యర్థి పార్టీలు పుస్తకంలోని కొన్ని అంశాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా దేశ రాజకీయ చరిత్రలో వివాదాస్పదమైన సంఘటనల ప్రస్తావన, వాటిపై ఆమె అభిప్రాయాలు, కుటుంబ రాజకీయాలపై వివరణలు చర్చకు వస్తున్నాయి. వ్యక్తిగత జ్ఞాపకాలుగా రచించిన పుస్తకం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారడం భారత రాజకీయాల్లో వ్యక్తిగత చరిత్రకు, ప్రజా జీవితానికి మధ్య ఉన్న సంబంధాన్ని మరోసారి స్పష్టం చేస్తోంది. **తెలంగాణ ప్రస్తావన లేకపోవడంపై విమర్శలు** సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ప్రస్తావన లేదన్న అంశం తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక చర్చకు దారితీసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని కాంగ్రెస్ నాయకులు ఎన్నో సందర్భాల్లో పేర్కొంటూ వచ్చారు. అలాంటప్పుడు ఆమె



జీవితంలోని రాజకీయ ఘట్టాలను వివరించిన ఆత్మకథలో తెలంగాణ ఉద్యమం ప్రస్తావన లేకపోవడం ఏమిటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు పోరాటం చేయడం, విద్యార్థులు, యువత త్యాగాలు చేయడం, ప్రజలు అనేక సంవత్సరాల పాటు ఉద్యమంలో పాల్గొనడం రాష్ట్ర చరిత్రలో చెరగని అధ్యాయం. ఈ చరిత్రను విస్మరించలేమన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.
తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయంతోనే సాధ్యమైందని ఆ పార్టీ నాయకులు చెబుతుంటే, రాష్ట్ర సాధన ప్రజల పోరాట ఫలితమని ఇతర పార్టీలు స్పష్టం చేస్తున్నాయి. ఈ రెండు వాదనల మధ్య తెలంగాణ ఏర్పాటు అంశం మరోసారి రాజకీయ చర్చకు వచ్చింది. ఒక రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న ప్రజా ఉద్యమం, రాజకీయ నిర్ణయాలు, నాయకత్వ పాత్రలను చరిత్రలో సమగ్రంగా నమోదు చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకుల ఆత్మకథలు ఈ బాధ్యతను ఎంతవరకు నిర్వర్తిస్తున్నాయన్న ప్రశ్న కూడా ఇప్పుడు ముందుకొస్తోంది.**విమర్శలు.. ప్రతివిమర్శలతో వేడెక్కిన రాజకీయం**
సోనియా ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన లేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. తెలంగాణ ఏర్పాటును కాంగ్రెస్ తన రాజకీయ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నప్పుడు, ఆ రాష్ట్ర సాధన చరిత్రకు ఆత్మకథలో చోటు కల్పించకపోవడం విరుద్ధంగా ఉందని వారు ప్రశ్నిస్తున్నారు. ఇదే అంశాన్ని రాజకీయంగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నాయకత్వంపై విమర్శలు చేస్తున్నారు. మరోవైపు ఆత్మకథలోని ఇతర రాజకీయ అంశాలపై కూడా బీజేపీ విమర్శలు చేయడంతో పుస్తకం చుట్టూ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

రాజకీయ విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే. అయితే చరిత్రకు సంబంధించిన అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించకుండా, వాస్తవాలను ప్రజల ముందుంచడం అవసరం. ఏ నాయకుడి పాత్ర ఎంత ఉందన్నది ప్రజా ఉద్యమాలు, అప్పటి రాజకీయ పరిస్థితులు, నిర్ణయాలు, చారిత్రక ఆధారాల ప్రాతిపదికన విశ్లేషించాలి. వ్యక్తిగత విమర్శలకు పరిమితం కాకుండా చరిత్రను సమగ్రంగా అర్థం చేసుకునే ప్రయత్నం జరగాలి.**వ్యక్తిగత అనుభవమా.. రాజకీయ చరిత్రనా?**ఆత్మకథ రాసే వ్యక్తికి తన జీవితంలోని సంఘటనలను తన దృక్కోణంలో వివరించే స్వేచ్ఛ ఉంటుంది. ప్రతి సంఘటనను ఒకే విధంగా చూడడం సాధ్యం కాదు. ఒక నాయకుడికి వ్యక్తిగతంగా బాధ కలిగించిన సంఘటనలు, రాజకీయంగా ఎదుర్కొన్న పరిణామాలు, కుటుంబ సంబంధాలు, జీవితంలో తీసుకున్న నిర్ణయాలు ఆత్మకథలో ప్రధానంగా ఉండవచ్చు. అయితే ప్రజా జీవితంలో కీలక పాత్ర పోషించిన నాయకుల జీవిత చరిత్రలు రాజకీయ చరిత్రతో ముడిపడి ఉంటాయి. అందువల్ల వాటిపై ప్రజలు, రాజకీయ పార్టీలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేయడం సహజం.సోనియా గాంధీ ఆత్మకథ కూడా వ్యక్తిగత జ్ఞాపకాలకు మాత్రమే పరిమితం కాకుండా రాజకీయ చర్చలకు దారితీయడం చూస్తుంటే, రాజకీయ నాయకుల రచనలకు ప్రజల్లో ఉన్న ఆసక్తి స్పష్టమవుతోంది. ఒక నాయకుడి జీవితాన్ని తెలుసుకోవాలనే ఆసక్తితో పుస్తకాన్ని చదివే వారు, అందులోని రాజకీయ అంశాలను విశ్లేషించే వారు, విమర్శించే వారు ఉంటారు. ఈ భిన్న స్పందనలే ప్రజాస్వామ్యంలో చర్చకు బలం చేకూరుస్తాయి.
చరిత్రను రాజకీయాలకు అతీతంగా చూడాలి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నాయకుల జీవితాలను, వారి నిర్ణయాలను, విజయాలు, వైఫల్యాలను చరిత్ర సమగ్రంగా నమోదు చేయాలి. ఏ ఒక్క పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజల ముందుంచడం అవసరం.
తెలంగాణ రాష్ట్ర సాధన వంటి ప్రజా ఉద్యమాలు వ్యక్తుల రాజకీయ పాత్రలకు మాత్రమే పరిమితం కాకుండా లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలు, పోరాటాలు, త్యాగాలతో ముడిపడి ఉన్నాయి. ఈ చరిత్రను భావితరాలకు అందించడం.

గిగ్ కార్మికులకు సంక్షేమ రక్షణ

డిజిటల్ ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్న కొద్దీ గిగ్ కార్మికుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. ఆన్‌లైన్ వేదికల ద్వారా ఆహారం, సరుకులు, ప్రయాణ సేవలు అందిస్తున్న డెలివరీ సిబ్బంది, డ్రైవర్లు నగర జీవనంలో కీలక భాగంగా మారారు. వినియోగదారులకు తక్కువ సమయంలో సేవలు అందిస్తూ, డిజిటల్ వ్యాపార వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న వీరి జీవితం మాత్రం అనేక సమస్యలతో నిండి ఉంది. స్వేచ్ఛగా పనిచేసే అవకాశమున్నప్పటికీ ఆదాయ భద్రత, ఉద్యోగ రక్షణ, ఆరోగ్య సంరక్షణ, ప్రమాద బీమా వంటి కనీస సదుపాయాలు లేకపోవడం ఆందోళనకరం. గిగ్ కార్మికుల సంక్షేమం, భద్రతపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గిగ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ఈ రంగంలో కీలక మార్పులకు నాంది పలికే అవకాశం ఉంది. కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు, ప్రమాద బీమా, ఆరోగ్య సంరక్షణ, ప్రసూతి ప్రయోజనాలు, పింఛన్ వంటి సదుపాయాలను కల్పించడం అభినందనీయం. అయితే ఈ ప్రయోజనాలు కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి కార్మికుడికి అందాలి. చట్టం అమలులో పారదర్శకత ఉండాలి. కార్మికుల సమస్యలను పరిష్కరించే వ్యవస్థ సమర్థంగా పనిచేయాలి. డిజిటల్ వేదికల ద్వారా ఉపాధి పొందుతున్న వారిని కేవలం సేవలందించే వ్యక్తులుగా కాకుండా, హక్కులు కలిగిన కార్మికులుగా గుర్తించాలి.గిగ్ కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలవాలి. ఉపాధి కల్పించే సంస్థలు తమ బాధ్యతలను గుర్తించి కార్మికుల భద్రతకు సహకరించాలి. ప్రభుత్వం, సంస్థలు, కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ చట్టం ఆశించిన ఫలితాలను అందిస్తుంది. ఆధునిక ఉపాధి విధానాల్లో కార్మికులకు గౌరవం, ఆర్థిక భరోసా, సామాజిక రక్షణ కల్పించడం సమాజ బాధ్యత. వారి శ్రమతో నడుస్తున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి కుటుంబాలకు భద్రమైన భవిష్యత్తు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.**డిజిటల్ కార్మికులకు భరోసా.. సంక్షేమమే లక్ష్యం**తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికుల



కోసం తీసుకొచ్చిన ప్రత్యేక చట్టం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసే విధంగా ఉంది. సుమారు ఆరు లక్షల మంది కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యం పెద్దదే. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కార్మికుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి. ప్రతి కార్మికుడికి చట్టం ద్వారా కల్పించే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి. ప్రమాదాలు జరిగినప్పుడు, అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు, కుటుంబంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు ప్రభుత్వం అందించే సహాయం వారికి అండగా నిలవాలి.సంక్షేమ నిధి నిర్వహణలో జవాబుదారీతనం ఉండాలి. ఆన్‌లైన్ వేదికల లావాదేవీలపై విధించే సెస్ ద్వారా సమకూరే నిధులు కార్మికుల ప్రయోజనాలకే వినియోగించాలి. నిధుల వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అర్హులైన వారికి సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి. కార్మికులు తమ హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా సరళమైన విధానాలను రూపొందించాలి. డిజిటల్ వేదికలపై పనిచేసే వారికి డిజిటల్ విధానంలోనే సంక్షేమ సేవలు అందుబాటులోకి తీసుకురావడం సముచితం.**శ్రమకు గౌరవం.. కుటుంబాలకు భరోసా**గిగ్ కార్మికులు ప్రతిరోజూ రోడ్లపై ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వాతావరణ పరిస్థితులు, రహదారి ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు, ఎక్కువ పని గంటలు, ఆదాయంలో అనిశ్చితి వారి జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. నిర్ణీత జీతం లేకపోవడం, సెలవులు తీసుకుంటే ఆదాయం తగ్గడం, అనారోగ్య సమయంలో పనిచేయలేకపోతే కుటుంబ పోషణ కష్టమవడం వంటి సమస్యలు వారిని వేధిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సామాజిక భద్రతా పథకాలు వారి జీవితాల్లో స్థిరత్వాన్ని తీసుకురావాలి.కార్మికుల కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించడం, పిల్లల విద్యకు సహాయం అందించడం, మహిళా కార్మికులకు ప్రసూతి ప్రయోజనాలు కల్పించడం, ప్రమాదాల సమయంలో తక్షణ ఆర్థిక సాయం అందించడం వంటి చర్యలు సమాజంలో భరోసాను పెంచుతాయి. కార్మికుల సంక్షేమాన్ని కుటుంబ సంక్షేమంతో అనుసంధానం చేసినప్పుడే ప్రభుత్వ పథకాల ప్రభావం మరింత విస్తృతమవుతుంది.**అమలులోనే చట్టానికి అసలైన విలువ**ప్రభుత్వాలు సంక్షేమ చట్టాలు తీసుకురావడం ఒక ముఖ్యమైన అడుగు. కానీ వాటి విజయాన్ని నిర్ణయించేది అమలు తీరు మాత్రమే. గిగ్ కార్మికులందరికీ నమోదు సౌకర్యం కల్పించడం, సంక్షేమ ప్రయోజనాల కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయడం, ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడం, కార్మికులకు అందించే సహాయంపై నిరంతర పర్యవేక్షణ అవసరం. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో సమీక్షలు నిర్వహించాలి. చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా ముందుకు సాగాలి. సంక్షేమ పథకాలు ప్రచారానికే పరిమితం కాకుండా కార్మికులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చాలి. డిజిటల్ రంగం అభివృద్ధి చెందుతున్న కొద్దీ కార్మికుల హక్కులు కూడా విస్తరించాలి. ఉపాధి కల్పించే సంస్థలు లాభాలతో పాటు సామాజిక బాధ్యతను కూడా స్వీకరించాలి.గిగ్ కార్మికులు ఆధునిక ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వాములు. వారి శ్రమ లేకుండా నగర జీవనం వేగంగా సాగడం కష్టమే. అందుకే వారి సంక్షేమం, భద్రతను ప్రభుత్వాలు ప్రాధాన్యతగా తీసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం సమర్థవంతంగా అమలైతే లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. శ్రమకు గుర్తింపు, కార్మికుడికి గౌరవం, కుటుంబానికి భద్రత కల్పించినప్పుడే సంక్షేమ పాలనకు నిజమైన అర్థం ఉంటుంది. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే ప్రజాస్వామ్య ప్రభుత్వాల అసలైన బాధ్యత.

అక్షయ నవమి రోజు ఈ మూడు చెట్లను పూజిస్తే- సంతానం గ్యారెంటీ!





పరమ పవిత్రమైన కార్తిక మాసంలో ప్రతి రోజు పండుగే! ప్రతి తిథి విశిష్టమైనదే! ఈ మాసంలో చేసే చిన్న పుణ్య కార్యం కూడా అక్షయమైన ఫలాన్ని అందిస్తుంది. విశేషించి కొన్ని పురాణ ప్రాశస్త్యం ఉన్న తిథుల్లో ఆచరించే ప్రత్యేక పూజలు సర్వ సంపదలు, సకల శుభాలు ప్రసాదిస్తాయని అంటారు. ఈ క్రమంలో కార్తిక మాసంలో జరుపుకునే మరో విశేషమైన పర్వదినం గురించి తెలుసుకుందాం.

అక్షయ నవమికార్తిక మాసం శుక్ల పక్షంలో వచ్చే నవమిని అక్షయ నవమిగా జరుపుకుంటాం. ఈ ఏడాది నవంబర్ 18, బుధవారం కార్తిక శుద్ధ నవమి సందర్భంగా అక్షయ నవమి పర్వదినాన్ని ఈ రోజునే జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు. సనాతన హిందూ ధర్మంలో ఎంతో పవిత్రమైన ఈ పండుగ రోజు జగద్ధాత్రిని పూజతో పాటు, శ్రీమన్నారాయణుని, ఉసిరిక చెట్టును పూజించడం సంప్రదాయం. ఈ సందర్భంగా అసలు అక్షయ నవమికి పురాణ పరంగా ఉన్న ప్రాశస్త్యాన్ని తెలుసుకుందాం.

సత్యయుగాది

పూర్వం లోకకల్యాణం కోసం శ్రీ మహా విష్ణువు కార్తిక శుద్ధ అష్టమి రోజు కూష్మాండుడు అనే రాక్షసుడ్ని సంహరించినట్లుగా స్కంద పురాణంలో వివరించి ఉంది. అలాగే కృత యుగం ఆరంభమైనది కూడా ఈ రోజు నుంచే అని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ రెండు సందర్భాలను పురస్కరించుకుని కార్తిక శుద్ధ నవమిని పర్వదినంగా జరుపుకోవడం సంప్రదాయంగా మారింది. కృత యుగ ఆరంభానికి సంకేతంగా ఈ రోజును 'సత్యయుగాది'గా పేర్కొంటారు.జగద్ధాత్రి పూజఅక్షయ నవమి రోజు జగద్ధాత్రి పూజ చేయాలి. ఈ రోజున లక్ష్మీనారాయణులను విశేషంగా పూజించాలి. జగద్ధాత్రి పూజ అంటే మూడు దేవతా వృక్షాల పూజ అని అర్థం. ఈ రోజు శ్రీ లక్ష్మీనారాయణుల సమక్షంలో రావి, ఉసిరి, తులసి మొక్కలను పూజించడం సంప్రదాయం. ముందుగా శ్రీ లక్ష్మీనారాయణుల సమక్షంలో ఆవునేతితో దీపారాధన చేయాలి. తరువాత రావి, ఉసిరి, తులసి మొక్కలను పసుపుకుంకుమలతో, అక్షింతలతో పూజించాలి. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ చేయాలి.

ఈ స్తోత్రాలు పఠించాలి

జగద్ధాత్రి పూజ సందర్భంగా ఈ రోజు శ్రీ లక్ష్మీనారాయణుల సన్నిధిలో, రావి, ఉసిరి, తులసి మొక్కలను పూజించిన అనంతరం విష్ణు విజయ స్తోత్రం, కనకధారా స్తోత్రం, దుర్గా స్తోత్రం, శ్రీలక్ష్మి అష్టోత్తరం పఠించాలి. పూజ పూర్తయ్యాక చక్కెర పొంగలి, దద్ధోజనం, జామకాయ, కొబ్బరికాయ నివేదించాలి. చివరగా మంగళ హారతులు ఇవ్వాలి.

ప్రదక్షిణలుఈ రోజు ఉసిరి చెట్టు, రావి చెట్టు, తులసి చెట్టుకు 9 సార్లు ప్రదక్షిణలు చేయడం సత్సంప్రదాయం. అలాగే ఈ పవిత్రమైన రోజున తూర్పు దిశలో నిలబడి 'ఓం ధాత్యై నమః' అనే మంత్రాన్ని జపించాలి.

సంతాన భాగ్యం

సంతానం కోరుకునే దంపతులు అక్షయ నవమి రోజు ఉపవాసం ఉండి, జగద్ధాత్రి పూజ చేయడం వలన సత్సంతానం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి.

ఈ దానాలు శ్రేష్ఠం

అక్షయ నవమి రోజున ఉసిరి పండ్లు, ఉన్ని వస్త్రాలు, అన్నదానం చేయడం అత్యంత శ్రేయోదాయకం. అలాగే ఈ రోజు సద్బ్రాహ్మణులకు సాలగ్రామ దానం, దీప దానం చేయడం కూడా విశేషమైన ఫలితాన్నిస్తుంది.

అక్షయ ఫలం

అక్షయం అంటే 'క్షయం' లేనిది, అనంతమైనదని అర్థం. అక్షయ నవమి రోజు చేసే ఈ పూజ అక్షయమైన ఫలాన్నిస్తుంది. ఈ పవిత్రమైన రోజున ఈ విధంగా శ్రీ లక్ష్మీనారాయణులను, రావి, ఉసిరి, తులసి మొక్కలను భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి సర్వ సంపదలు లభిస్తాయని, సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం.

వృక్షో రక్షతి రక్షితః

అక్షయ నవమి రోజు ఇంటి ఆవరణలో లేదా దేవాలయ ప్రాంగణంలో ఉసిరి, తులసి చెట్లు నాటడం వల్ల ఇంట్లో సానుకూల శక్తులకు శక్తి పెరిగి కష్టాలన్నీ తొలగిపోతాయి. అయితే వాస్తు శాస్త్రం ప్రకారం, ఉత్తర దిశలో ఈ ఉసిరి చెట్టును నాటడం వల్ల లక్ష్మీదేవి ఆశీస్సులు లభిస్తాయి. ఒకవేళ ఉత్తర దిశలో సాధ్యం కాకపోతే, తూర్పు దిశలో కూడా ఉసిరి చెట్లను నాటవచ్చు. రానున్న అక్షయ నవమి రోజు మనం కూడా లక్ష్మీనారాయణులను, రావి, ఉసిరి, తులసి మొక్కలను భక్తిశ్రద్ధలతో ఎం సకల శుభాలు పొందుదాం.

జై శ్రీమన్నారాయణ! ఓం శ్రీ మహాలక్ష్మి దేవ్యై నమః!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

మండల పూజలు- ఈ సమయంలో అయ్యప్పలు పాటించాల్సిన నియమాలు ఇవే!



హరిహర క్షేత్రం శబరిమల ఇతర క్షేత్రాల వల్లే ప్రతిరోజు ఉదయం, సాయంత్రం తెరిచే సంప్రదాయం ఉండదు. శబరిమల క్షేత్ర సంప్రదాయాలని చాలా విభిన్నమైనవి, ప్రత్యేకమైనవి. ఈ క్షేత్రాన్ని దర్శించడం కూడా అందరికీ సాధ్యం కాదు. అయ్యప్ప మాల ధరించి, మండల రోజులు దీక్షాధారులై కఠిన నియమాలతో పాదచారులై పంబ నదిని దాటి, 18 మెట్లు ఎక్కిన వారికి మాత్రమే అయ్యప్పను దర్శించే అదృష్టం ఉంటుంది. అయితే శబరివ ల ఆలయం ఎప్పుడు తెరచి ఉంటుంది? ఏ రోజుల్లో అయ్యప్పను దర్శించుకోవచ్చు అనే వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.

ఏడాదిలో జరిగే ముఖ్య ఉత్సవాలు

ఏడాదిలో కొన్ని ప్రత్యేకమైన రోజుల్లో మాత్రమే అయ్యప్ప స్వామి దర్శనం లభిస్తుంది. సాధారణ రోజుల్లో ఆలయం మూసి ఉంటుంది. కానీ ప్రతి మలయాళ నెలలో మొదటి 5 రోజులు పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తారు. ప్రతి నెల మాసపూజ సమయాల్లోనూ, విషు పర్వదినం రోజు, ఓనం పూజ, మండల పూజ, మకర విళక్కు అంటే సంక్రాంతి సందర్భంగా జరిగే జ్యోతి దర్శనం తదితర ఉత్సవాలు శబరిమలలో ఒక ఏడాదిలో జరిగే ముఖ్య ఉత్సవాలు.

మండల పూజలు

ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో అంటే కార్తిక మాసంలో 41 రోజుల పాటు మండల పూజలు జరుగుతాయి. చివరి రోజు ప్రత్యేక పూజ నిర్వహిస్తారు. సాధారణంగా ఈ తేదీలు మలయాళ పంచాంగాన్ని అనుసరించి నిర్ణయిస్తారు. ఈ ఏడాది మండల పూజల కోసం ఆలయం నవంబర్ 16న తెరచుకోనుంది. మండల మాసం నవంబర్ 17న ప్రారంభమై డిసెంబర్ 27 వరకు కొనసాగుతుందని ఆలయ అధికారులు వెల్లడించారు. మండల పూజ మహోత్సవానికి ముందుగా ట్రావెన్‌కోర్ రాజవంశీయులు స్వామివారికి బంగారు ఆభరణాన్ని తయారు చేయిస్తారు. మండల పూజ ప్రారంభం రోజు ఈ ఆభరణాన్ని స్వామివారికి అలంకరించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

మండల పూజ విశేషాలు

శబరిమలకు అయ్యప్పమాల ధరించి, దీక్షాధారులై వెళ్లే భక్తులు మండలం పాటు దీక్ష వహిస్తారు. ఇదే సమయంలో అయ్యప్ప స్వామి క్షేత్రంలో కూడా మండల పూజలు జరుగుతాయి. ఈ పవిత్ర కాలంలో భక్తులు 41 రోజుల పాటు మండల దీక్షను ఆచరిస్తారు. అయ్యప్ప మాలను ధరించి, బ్రహ్మచర్యం, సాత్విక ఆహారం, ఇంద్రియ నిగ్రహం, నిత్య పూజలు, భజనలు, హరిహరసుతుని నామస్మరణతో ఆధ్యాత్మిక జీవితాన్ని గడుపుతారు. అయ్యప్ప స్వామి మాలను గురుస్వామి చేతుల మీదుగా ధరించడం జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దేవాలయాలను సందర్శించి పూజలు చేయడం దీక్షలో భాగంగా తప్పనిసరిగా ఆచరించాలి.

ఈ నియమాలు తప్పనిసరి

అయ్యప్ప దీక్షాధారులు కొన్ని నియమాలు తప్పనిసరిగా పాటించాలి. ఇందులో భాగంగా సాత్విక ఆహారాన్ని మాత్రమే స్వీకరించడం, కోపం, అసూయ, అహంకారాలకు దూరంగా ఉండటం ప్రధానం. అలాగే సత్యం, అహింస వంటివి పాటించడం కూడా ముఖ్యమే

అయ్యప్ప శరణుఘోష

అయ్యప్ప దీక్షాధారులు నిరంతరం స్వామియే శరణం అయ్యప్ప అనే నామస్మరణ చేయడం వల్ల దీక్షలో ఏకాగ్రత పెరుగుతుంది. మండల దీక్ష అనేది కేవలం నలభై ఒక్క రోజుల పాటు పాటించే నియమం మాత్రమే కాదు. అది మనిషి తన మనస్సును పవిత్రం చేసుకొని, కోరికలను అదుపులో ఉంచుకొని, ఇంద్రియ నిగ్రహాన్ని అలవర్చుకొని, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపడానికి చేసే ఒక ఆధ్యాత్మిక సాధనగా ఉపకరిస్తుంది.

అయ్యప్ప దీక్షలో పరమార్థం

అయ్యప్ప మండల దీక్ష ద్వారా సహనం, భక్తి, వినయం, సమానత్వ భావనలను అలవర్చుకుంటూ అహంకారాన్ని విడిచిపెట్టి భగవంతుని సన్నిధికి చేరువ కావడమే అసలైన లక్ష్యం. పంబను దాటి స్వామి సన్నిధికి చేరే ప్రయాణం కంటే మనలోని చెడు ఆలోచనలను జయించి మనస్సును దైవమయం చేసుకోవడమే నిజమైన అయ్యప్ప దీక్ష! ఇదే అయ్యప్ప దీక్షలోని అసలైన అంతరార్థం.

ఎవరు చేపట్టాలి?

అయ్యప్ప స్వామి మండల దీక్ష చేపట్టడానికి కులమతాలకు అతీతంగా అందరూ అర్హులే! పసిపిల్లల నుంచి పండు ముదుసలి వరకు శక్తి, భక్తి ఉంటే అయ్యప్ప మాల ధరించవచ్చు. అయితే మహిళలకు మాత్రం వయోపరిమితి ఉంటుంది. 8 సంవత్సరాల లోపు అమ్మాయిలు, అరవై సంవత్సరాలు దాటిన స్త్రీలు మాత్రమే శబరిమల అయ్యప్ప దర్శనానికి అర్హులు. భగవంతునిపై భక్తి ఎంత ప్రధానమో ఆలయ మర్యాదలు సంప్రదాయాలు పాటించడం కూడా అంతే ప్రధానం. ఆలయ మర్యాదలు గౌరవించడం అంటే భగవంతునిపై విశ్వాసాన్ని ప్రకటించడమే! ఈ కార్తిక మాసంలో అయ్యప్పను నేరుగా దర్శించలేకపోయిన దీక్షాధారులకు బిక్ష పెట్టినా, వారికి ఇతర సౌకర్యాలు కల్పించినా, అయ్యప్ప అనుగ్రహానికి పాత్రులు కావచ్చు.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

సంపద, సౌందర్యానికి ప్రతీక "లక్ష్మీదేవి" – తన వాహనంగా గుడ్లగూబను ఎందుకు ఎంచుకుంది?

పార్వతీ దేవి వాహనం సింహం, సరస్వతీ దేవి వాహనం హంస. లక్ష్మీదేవి చైతన్యం, జ్ఞానానికి ప్రాధాన్యమిస్తూ గుడ్లగూబ (ఉలూకం)ను తన వాహనంగా ఎంచుకుంది. డబ్బు మనుషులను గుడ్డివారిగా చేస్తుందని, బాధ్యత, స్పష్టమైన ఆలోచనలు కలిగి ఉండాలని దీని అర్థం. గుడ్లగూబ అప్రమత్తత, జాగరూకతకు ప్రతీకగా నిలుస్తుందని పండితులు చెప్తున్నారు.

లక్ష్మీదేవి సంపద, శ్రేయస్సు, అదృష్టంతో ముడిపడి ఉంటుంది. కానీ నెమలి, హంస వంటి ఇతర అందమైన పక్షులు అందుబాటులో ఉన్నప్పటికీ, ఆమె తన వాహనంగా గుడ్లగూబను ఎందుకు ఎంచుకుంది? డబ్బు, మానవ స్వభావాన్ని చెప్పకనే చెప్తుంది. చీకటిలో ఉండే గుడ్లగూబ స్పష్టంగానూ చూడగలుగుతుంది. అందుకే లక్ష్మీదేవితో దానికున్న సంబంధం ఒక లోతైన ప్రతీకాత్మక అర్థాన్ని కలిగి ఉంది. అందరూ సంపదతో గుడ్డివాళైనప్పుడు, స్పష్టంగా చూడగల సామర్థ్యం గురించే తప్ప అందం లేదా రూపానికి సంబంధించింది కాదని తెలుసుకోవాలి.సంపద, సౌందర్యానికి ప్రతీకసంపద, సౌందర్యానికి ప్రతీక అయిన లక్ష్మీదేవి తన వాహనంగా గుడ్లగూబను ఎందుకు ఎంచుకుంది? అని అనుమానం సహజమే. వాస్తవానికి గరుడుడు, హంస, నెమలి వంటివి మరింత ఆకట్టుకునే ఎంపికలుగా కనిపించినా ఇతరులు గమనించని సూక్ష్మమైన విషయాన్ని గుడ్లగూబ ద్వారా తెలుసుకోవచ్చు. సంపద వచ్చినపుడు ఎలా వ్యవహరించాలో తెలియజేస్తుంది.

చీకట్లోనూ చూడగల సామర్థ్యం

గుడ్లగూబలు తక్కువ కాంతిలో చూడటానికి, వేటాడటానికి చురుకుగా ఉంటాయి. అదే విధంగా డబ్బు శక్తిమంతులుగా, గొప్ప వాళ్లమని భావించేలా చేస్తుంది. అహంకారాన్ని, గర్వాన్ని ప్రోత్సహిస్తుంది. జీవితాన్ని మెరుగుపరిచే సంపద వ్యక్తి మంచీ, చెడులను గుర్తించే సామర్థ్యాన్ని ఎప్పటికీ దూరం చేయకూడదన్నది అంతరార్థం.జాగ్రత్తతో కూడిన నిర్ణయాలు, నష్టాల పట్ల అవగాహన, విచక్షణారహితంగా ఖర్చు చేయకుండా ఉండే క్రమశిక్షణ అవసరం. గుడ్లగూబ చీకటిలో ఎలాగైతే అప్రమత్తంగా ఉంటుందో, అలాగే జీవితం సుఖవంతంగా మారినప్పుడు ప్రజలు కూడా శ్రద్ధగా ఉండాలి.



విజయం అతివిశ్వాసానికి లేదా తప్పుడు భద్రతా భావనికి దారితీయకూడదు.

లక్ష్మీ గుడ్లగూబ మనకు నేర్పేది

గుడ్లగూబ వాహనం సంపదకు, జ్ఞానానికి మధ్య ఉన్న సంబంధం గురించి ఆలోచించమని ప్రోత్సహిస్తుంది. డబ్బు సౌకర్యాన్ని, అవకాశాలను మాత్రమే అందిస్తుంది తప్ప ఆలోచనాపరులుగా లేదా బాధ్యతాయుతంగా మార్చలేదన్నది వాస్తవం. ప్రణాళిక లేకుండా చేసే ఖర్చులు, నష్టాలను పట్టించుకోని, లేదా ఇతరులను తక్కువగా చూసే వ్యక్తులు ఆర్థిక వనరులు ఉన్నా ఇబ్బందులు పడొచ్చు.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పే

గుడ్లగూబ వాహనం మాత్రమే కాదు

గుడ్లగూబ లక్ష్మీదేవి వాహనం మాత్రమే కాదు. అది ఎల్లప్పుడూ కాపలా కాసే ఒక సంరక్షకుడిగానూ పురాణాల్లో వర్ణించారు. సంపద ఆర్థిక శ్రేయస్సులో ఒక భాగం. దానిని కాపాడుకోవడానికి జాగ్రత్తతో కూడిన నిర్ణయాలు, నష్టాల పట్ల అవగాహన, విచక్షణారహితంగా ఖర్చు చేయకుండా ఉండే క్రమశిక్షణ అవసరం. గుడ్లగూబ చీకటిలో ఎలాగైతే అప్రమత్తంగా ఉంటుందో, అలాగే జీవితం సుఖవంతంగా మారినప్పుడు ప్రజలు కూడా శ్రద్ధగా ఉండాలి. విజయం అతివిశ్వాసానికి లేదా తప్పుడు భద్రతా భావనికి దారితీయకూడదు.

లక్ష్మీ గుడ్లగూబ మనకు నేర్పేది

గుడ్లగూబ వాహనం సంపదకు, జ్ఞానానికి మధ్య ఉన్న సంబంధం గురించి ఆలోచించమని ప్రోత్సహిస్తుంది. డబ్బు సౌకర్యాన్ని, అవకాశాలను మాత్రమే అందిస్తుంది తప్ప ఆలోచనాపరులుగా లేదా బాధ్యతాయుతంగా మార్చలేదన్నది వాస్తవం. ప్రణాళిక లేకుండా చేసే ఖర్చులు, నష్టాలను పట్టించుకోని, లేదా ఇతరులను తక్కువగా చూసే వ్యక్తులు ఆర్థిక వనరులు ఉన్నా ఇబ్బందులు పడొచ్చు.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

ఆడవాళ్లు ఎక్కువసేపు 'షాపింగ్' ఎందుకు చేస్తారో తెలుసా? – దీని వెనుకున్న 'సీక్రెట్' ఇదే!



షాపింగ్ మాల్?లోకి అడుగుపెడితే చాలు గంటలు నిమిషాల్లా కరిగిపోతాయి. ముఖ్యంగా ఆడవాళ్లు 'ఇది బాగుందా? అది బాగుందా?' అంటూ రకరకాల దుస్తులు, వస్తువులు పరిశీలిస్తూ ఉంటే, వెంట వచ్చిన వారికి ఓపిక నశించిపోతుంది. అసలు వీళ్లకు షాపింగ్ అంటే ఎందుకంత పిచ్చి? అని విసుక్కునేవారూ ఎందరో! కానీ, ఇది కేవలం వస్తువులు కొనే ముచ్చట మాత్రమే కాదు సుమా! దీని వెనుక ఒక అద్భుతమైన సైకాలజికల్ సీక్రెట్ దాగి ఉందంటున్నారు నిపుణులు. అదే, 'రిటైల్ థెరపీ'. ఇంతకీ, అసలేంటి ఈ థెరపీ? దీనివల్ల కలిగే లాభాలేంటి? వంటి పూర్తి వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.రోజంతా ఇల్లు, ఆఫీసు పనులతో సతమతమయ్యే మనసుకి షాపింగ్ ఒక అద్భుతమైన బ్రేక్. రంగురంగుల వస్తువులను చూడటం, నచ్చింది తాకడం, కేవలం తనకోసం ఒక వస్తువును ఎంచుకోవడం మహిళలకు దైనందిన ఒత్తిడి నుంచి స్వేచ్ఛను ఇస్తుంది. ఈ చిన్న అనుభూతి వారి విచారాన్ని తగ్గించి తక్షణ ఆనందాన్ని ఇస్తుంది. దీన్నే సైన్స్ భాషలో 'రిటైల్ థెరపీ' అంటారని చెబుతున్నారు నిపుణులు.కొత్త డ్రెస్, చిన్న ఇయర్ రింగ్ లేదా ఒక లిప్‌స్టిక్ ఇలా ఏదైనా కొత్త వస్తువు కొనాలని డిసైడ్ అవ్వడమే ఆలస్యం, మన మెదడులో డోపమైన్ అనే హ్యాపీ హార్మోన్ విడుదలవుతుందట. నిజానికి వస్తువును చేతిలోకి తీసుకోవడం కంటే, దాన్ని ఎలా కొనాలి అని ఊహించుకుంటూ, మార్కెట్?లో వెతికి ఎంచుకునే ఆ ప్రాసెస్ ఉందే అదే మనకు ఎక్కువ ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుందని న్యూరో సైన్స్ చెబుతోంది. అందుకే ఒత్తిడి, బాధలో ఉన్నప్పుడు చిన్న షాపింగ్‌తో మనసు తేలికపడి రోజంతా ఉత్సాహంగా అనిపిస్తుందని చెబుతున్నారు నిపుణులు.పెళ్లికి ముందే శిక్షణ! – 'మ్యారేజ్ సర్టిఫికెట్ కోర్సు' తీసుకొచ్చిన కళాశాల!మహిళలు ఒత్తిడి లేదా ఆందోళనలో ఉన్నప్పుడు జీవితం తమ చేతుల్లో లేదనే ఒక రకమైన నిస్సహాయత ఆవహిస్తుంది. అలాంటప్పుడు మార్కెట్?కు వెళ్లి తనకు నచ్చిన రంగు, సైజు, బ్రాండ్‌ను తానే ఎంచుకుని కాస్త బేరం ఆడి కొనుగోలు చేసినప్పుడు వచ్చే చిన్న గెలుపు భావన 'నా సంతోషం నా చేతుల్లోనే ఉంది' అనే నమ్మకాన్ని తిరిగి ఇస్తుంది. ఎప్పుడూ అందరి కోసం ఆలోచించే ఆడవారికి 'ఇది నాకు బాగుంటుందా?' అని అద్దం ముందు నిలబడి చూసుకునే ఆ ఐదు నిమిషాలు తమను తాము ప్రేమించుకునే అద్భుతమైన సమయం. అది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందంటున్నారు.షాపింగ్ మాల్స్?లో నచ్చిన రంగులు, సరికొత్త డిజైన్లు చూడటం, మ్యాచింగ్ చేయడం మెదడును చురుగ్గా ఉంచి క్రియేటివిటీని పెంచుతుందంటున్నారు. ఒంటరిగా వెళ్లడం కంటే ఫ్రెండ్స్?తో, అమ్మతో కలిసి వెళ్తే ఆ టైమ్ సరదాగా గడిచిపోతుంది. దీనివల్ల ఒకరినొకరు అర్థం చేసుకునే అవకాశం దొరికి బంధాలు కూడా బలపడతాయి. అన్నింటికీ మించి ఆన్‌లైన్ కన్నా బయటికి వెళ్లి కొనడం వల్ల కాస్త నడక, వ్యాయామం కూడా

హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ కింద గాయాలతో పడి ఉన్న వృద్ధురాలు మృతి!

★ చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో తుదిశ్వాస



సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) :హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ కింద గాయాలతో పడి ఉన్న గుర్తుతెలియని వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. సుమారు 60 నుంచి 65 ఏళ్ల వయసున్న ఆమె ఈ నెల 14న గాయాలతో కనిపించగా, పోలీసులు వెంటనే స్పందించి గాంధీ ఆసుపత్రికి తరలించారు.

పోలీసుల వివరాల ప్రకారం.. నవంబర్ 14న ఉదయం 9 గంటల సమయంలో హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ కింద గుర్తుతెలియని వృద్ధురాలు గాయాలతో పడి ఉన్నట్లు డయల్-112కు సమాచారం అందింది. వెంటనే మియాపూర్ పోలీస్‌స్టేషన్ పెట్రోలింగ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు నవంబర్ 17న రాత్రి 7.06 గంటలకు మృతి చెందింది. ఈ విషయాన్ని ఆసుపత్రి అధికారులు నవంబర్ 18న పోలీసులకు తెలియజేశారు.

హెడ్ కానిస్టేబుల్ డి. శ్రీనివాసరావు (హెచ్‌సీ-2706) ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు క్రైమ్ నంబర్ 1640/2026 కింద బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేశారు. దర్యాప్తును హెడ్ కానిస్టేబుల్ పి. మల్లేష్ (హెచ్‌సీ-3044)కు అప్పగించారు. వృద్ధురాలి గుర్తింపు, గాయాలకు గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

చలికాలంలో పాములు ఎక్కడికి వెళ్తాయి? మీ ఇంటి మూలల్లోనే దాక్కోగల 7 రకాల పాములు!

చలికాలం మొదలైంది. వాతావరణం చల్లబడింది. ఇప్పటికే చలిగాలులు ఎక్కువగా వీస్తున్నాయి. ఇక, వాతావరణం చల్లబడగానే పాములు మాయమైనపోయాయని.. మళ్లీ వసంతకాలం వచ్చేవరకు కనిపించవని చాలా మంది భావిస్తారు. అయితే, అవి నిజానికి ఎక్కడికీ వెళ్లవు. కేవలం వాటి కదలికల్ని తగ్గించుకుని నిశ్శబ్దంగా ఉంటాయి.

సాధారణంగా పాములు తమ శరీర ఉష్ణోగ్రతను సొంతంగా ఉత్పత్తి చేసుకోలేవు.అందుకే చలికాలంలో వాటి శరీర వేగం తగ్గిపోయి.. వెచ్చదనం కోసం సురక్షితమైన, చీకటి ప్రదేశాల్ని వెతుక్కుంటాయి. సాధారణంగా కట్టెల కుప్పలు, స్టోర్ రూములు, ఎరువుల దిబ్బలు, పంట పొలాలు లేదా ఇంటి తోటలోని మూలల్లో ఇవి తలదాచుకుంటాయి.

చలికాలంలో మన ఇళ్ల దగ్గర ప్రాంతాల్లో దాక్కునే ఏడు రకాల పాములు ఏంటో తెలుసుకుందాం.మీరు మెచ్చే కథనాలులమ్మరే తోయిబాలో చేరి సరిగ్గా ఏడాది.. కశ్మీర్ ఉగ్రవాది చివరి కోరిక నెరవేర్చిన భద్రతా దళాలు..!తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో 95.3 శాతం మందికి గ్యాస్ కనెక్షన్లు.. దేశంలోనే నంబర్ వన్!

బాహుబలి 2, పుష్ప 2 దరిదాపుల్లో కూడా లేని 'రామాయణం'.. భారీ కలెక్షన్ల వెనుక మతలబు ఇదేనా?

ఏపీపై అతి తీవ్ర తుఫాన్‌గా విరుచుకుపడనున్న అక్వాన్.. ఆ రెండు రోజులూ గండమే, ఈ జిల్లాల్లో అతి భారీ వర్షాలు

దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రాంతాల్లో కనిపించే నాగుపాములు గ్రామాలు, పొలాల సమీపంలోని ఎలుకల బొరియలు, చెదపుట్టలు, రాళ్ల కుప్పల్లో దాక్కుంటాయి. ఇవి అత్యంత విషపూరితమైనవి. సాధారణంగా మనుషుల కంట పడకుండా తప్పించుకునే ప్రయత్నమే చేస్తాయి కానీ, అనుకోకుండా వాటికి తగిలినా లేదా భయపెట్టినా ఆత్మరక్షణ కోసం కాటు వేస్తాయి.చిన్నగా, సన్నగా ఉండి ఎక్కువగా రాత్రిపూట సంచరించే కట్లపాము భారతదేశంలోని అత్యంత ప్రమాదకరమైన పాములలో ఒకటి. ఇది ఇళ్లలోని చీకటి మూలలు, వస్తువులు చిందరవందరగా పడి ఉన్న గదులు, నేలకు దగ్గరగా ఉండే సందులలోకి సులభంగా దూరిపోతుంది. ఇది



కరిచినప్పుడు నొప్పి కూడా తెలియకపోవచ్చు, కాబట్టి ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే అత్యవసర వైద్య సాయం తీసుకోవాలి.ఎక్కువగా గడ్డి మైదానాలు, పొలాలు, పొదలు ఉండే ప్రాంతాల్లో కనిపించే ఈ పాము శరీరం బలిష్టంగా ఉంటుంది. పంట కోతల తర్వాత మిగిలిన గడ్డి, రాళ్ల కుప్పల వంటి వెచ్చని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవడానికి ఇది ఇష్టపడుతుంది. దీని శరీర రంగు పరిసరాల్లో కలిసిపోయేలా ఉండటం వల్ల సులభంగా గుర్తించలేం, కాబట్టి నడిచేటప్పుడు అడుగు చూసి వేయడం చాలా ముఖ్యం.

పరిమాణంలో చిన్నదిగా ఉన్నా చాలా ప్రమాదకరమైన పాము ఇది. పొడిగా, ఇసుక లేదా రాళ్లతో కూడిన నేలలను ఇది ఎక్కువగా ఇష్టపడుతుంది. రాళ్లు, చెక్క దుంగలు, చెత్తాచెదారం కింద దాక్కుంటుంది. ప్రమాదం పొంచి ఉందని భావించినప్పుడు తన శరీరంపై ఉండే పొలుసులను ఒకదానికొకటి రాపిడి చేసి ఒక రకమైన గరగరలాడే శబ్దాన్ని చేస్తుంది.

ఇళ్లు, పశువుల కొట్టాలు, తోటల చుట్టుపక్కల తరచుగా కనిపించే ఈ పాము విషరహితమైనది. ఇవి ఎలుకలను తిని రైతులకు, ఇళ్ల వారికి ఎంతో మేలు చేస్తాయి. చలికాలంలో ఇవి ఇంటి పైకప్పు సందులు, కట్టెల కుప్పలు, చెట్ల తొర్రల్లో తలదాచుకుంటాయి.

సాధారణంగా నీటి వనరుల సమీపంలో కనిపించే ఈ విషరహిత పాము, చలి వాతావరణంలో కూడా చెరువులు, మురుగు కాలువలు, తోటలోని తడిగా ఉండే మూలల్లో ఉంటుంది. దీని రూపాన్ని చూసి చాలామంది ప్రమాదకరమైన విషపూరిత పాముగా పొరబడుతుంటారు.

అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేస్తే చర్యలు శూన్యం..

మై క్యూర్‌లో మాత్రం ఫిర్యాదు క్లోజ్! ఇదేనా ప్రజా సమస్యల పరిష్కారం?

- ప్రజలు ఫిర్యాదులు చేస్తుంటే అధికారులు ఫైళ్లు మూసేస్తున్నారు.. నిర్మాణదారులు మాత్రం సెల్లార్లు, కమర్షియల్ భవనాలు నిర్మించుకుంటూ పోతున్నారా?
- క్షేత్రస్థాయిలో అక్రమాలు కనిపించవా? ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు కనిపించవా? కనిపించినా చర్యలు తీసుకునే చిత్తశుద్ధి లేదా?
- మై క్యూర్ ఫిర్యాదుల పరిష్కారం పేరుతో క్లోజింగ్ డ్రామా.. సమస్య యథాతథం, నిర్మాణం మాత్రం శరవేగం!
- ఫిర్యాదుదారులకు సమాధానం లేదు.. నిర్మాణదారులకు అడ్డంకి లేదు.. సర్కిల్--55లో టౌన్‌ప్లానింగ్ పాలన ఎవరి కోసం?
- మామూళ్ల ఆరోపణలపై మౌనం ఎందుకు? అక్రమ నిర్మాణాలపై చర్యలకు వెనుకడుగు ఎందుకు? ఉన్నతాధికారుల విచారణకు సిద్ధమా?
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మౌనంగా ఉంటే.. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేదెవరు?
- ఫిర్యాదులు క్లోజ్.. అక్రమ నిర్మాణాలు ఓపెన్! ప్రజల నమ్మకంతో ఆడుకుంటున్నారా?
- ఇంటి నంబర్ 1215పై ఫిర్యాదుల పరంపర.. అధికారుల నిర్లక్ష్యానికి అంతులేదా? ఏసీపీ, డీసీ కళ్లు తెరిచేది ఎప్పుడు?
- ప్రజల ఫిర్యాదులకు విలువ లేదా? బిల్డర్ల నిర్మాణాల ముందు టౌన్‌ప్లానింగ్ శాఖ చేతులెత్తేసిందా?



కుత్బుల్లాపూర్, నవంబర్ 18 (పీపుల్స్ న్యూస్) :జీడిమెట్ల సర్కిల్--55 టౌన్‌ప్లానింగ్ శాఖలో ప్రజల ఫిర్యాదులకు విలువ లేదా? అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? ఆన్‌లైన్‌లో మై క్యూర్ ద్వారా ఫిర్యాదు చేస్తే క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కరించకుండానే ఫిర్యాదును క్లోజ్ చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఫిర్యాదులు మాత్రం నమోదవుతున్నాయి.. పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదుల పరిష్కార శాతం పెంచుకోవడమే లక్ష్యమా? లేక అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడమే అధికారుల బాధ్యతా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

✷ఫిర్యాదు చేస్తే క్లోజ్.. నిర్మాణదారులకు మాత్రం ఫ్రీ హ్యాండ్!

పెట్ బషీరాబాద్, జీడిమెట్ల గ్రామంలోని ఇంటి నంబర్ 1215 వద్ద సెల్లార్‌తో పాటు వాణిజ్య భవన నిర్మాణ పనులపై అభ్యంతరాలు, ఫిర్యాదులు వ్యక్తమవుతున్నాయి. రెసిడెన్షియల్ అనుమతుల ముసుగులో కమర్షియల్ నిర్మాణం జరుగుతోందనే ఆరోపణలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి వాస్తవాలు నిర్ధారించాల్సి ఉంది. కానీ మై క్యూర్ ఆన్‌లైన్ ఫిర్యాదులు సైతం పరిష్కారం కాకుండానే మూసివేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు చేసిన ప్రజలకు న్యాయం జరగకపోగా, నిర్మాణ పనులు మాత్రం ఆగడం లేదనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

✷మై క్యూర్ ఫిర్యాదులు క్లోజ్ చేసేందుకేనా?

ప్రజలు ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకంతో ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేస్తున్నారు. అయితే ఫిర్యాదులో పేర్కొన్న సమస్య పరిష్కారమైందా? అధికారులు స్థలాన్ని సందర్శించారా? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్నారా? అనే విషయాలను నిర్ధారించకుండా ఫిర్యాదులను మూసివేస్తే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? ఫిర్యాదుల పరిష్కారం పేరుతో కాగితాలపై వ్యవహారాలు ముగిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయి తనిఖీ నివేదిక, తీసుకున్న చర్యల వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది.

✷మామూళ్ల మత్తులో చర్యలకు వెనుకడుగా?

అక్రమ నిర్మాణాల వ్యవహారంలో మామూళ్ల ఆరోపణలు కూడా వినిపిస్తున్న నేపథ్యంలో అధికారుల పనితీరుపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకపోవడానికి కారణమేంటి? నిర్మాణదారులకు ఎవరైనా అండగా నిలుస్తున్నారా? అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి. లంచాలు తీసుకుంటున్నారనే ఆరోపణలను నిర్ధారించకుండా నిజాలుగా ప్రచారం చేయలేం. అయితే వాటిపై విచారణ జరిపి వాస్తవాలను తేల్చాల్సిన బాధ్యత మాత్రం ఉన్నతాధికారులదే.

✷ఏసీపీ, డీసీ స్పందించేది ఎప్పుడు?

సర్కిల్--55 పరిధిలోని ఇంటి నంబర్ 1215 నిర్మాణ అనుమతులు, సెల్లార్ అనుమతి, వాస్తవ నిర్మాణ స్వరూపం, మై క్యూర్‌లో నమోదైన ఫిర్యాదులు, వాటిని క్లోజ్ చేసిన అధికారుల



వివరాలను పరిశీలించాలి. ఫిర్యాదులను పరిష్కరించకుండా మూసివేసినట్లు తేలితే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణం నిర్ధారణ అయితే తక్షణమే పనులు నిలిపివేసి చట్టప్రకారం చర్యలు చేపట్టాలి.ప్రజలు ఫిర్యాదు చేయడం తప్పా? అధికారులు స్పందించకపోవడం బాధ్యతా? మై క్యూర్‌లో ఫిర్యాదులను క్లోజ్ చేస్తే క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలు ఆగిపోతాయా? ప్రజల సమస్యల కంటే నిర్మాణదారుల ప్రయోజనాలే ముఖ్యమవుతున్నాయా? సర్కిల్--55 టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరుపై ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ చేపట్టాలి. ఫిర్యాదులను క్లోజ్ చేసే చేతులు అక్రమ నిర్మాణాలను అడ్డుకునే చర్యలు ఎప్పుడు చేపడతాయి? అన్నది ప్రజల ప్రశ్న. దీనికి సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిందే.

గ్యాస్‌పై వండినా గిన్నెలకి మసి పడుతుందా, ప్రాబ్లమ్ ఏంటి, ఎలా సాల్వ్ చేయాలి

గ్యాస్‌పై వండితే వంట ఈజీగా అవుతుంది. ఎలాంటి పొగ, మసి ఉండదనుకుంటాం. కొన్ని గ్యాస్ స్టౌల బర్నర్స్ నుంచి మంట సరిగ్గా రాదు. దీంతో బర్నర్, వంట పాత్రలు నల్లగా మారతాయి. అయితే, దీనికి చాలానే కారణాలు ఉన్నాయి. బర్నర్స్‌ని క్లీన్ చేయకపోవడం, రంధ్రాలు, రింగులని మూసుకుపోయి మరకలు, గ్రీజు, దుమ్ము పేరుకుపోయి మసి పడుతుంటాయి. ఈ ప్రాబ్లమ్‌ని ఎలా ఫిక్స్ చేయాలి. గిన్నెలకి మసి పట్టకుండా ఎలా వంట చేయాలి.ముందుకాలంలో కట్టెలపై వంట చేసేవాళ్ళం. కానీ, రాన్రాను అది కాస్తా అప్‌డేట్ అయి గ్యాస్ స్టౌకి షిఫ్ట్ అయ్యాం. దీని వల్ల కట్టెలతో వచ్చే పొగ, మసి వంటి సమస్యలు తగ్గాయనుకుంటాం. కానీ, గ్యాస్ స్టౌ వాడినప్పుడు కూడా మంట తక్కువగా రావడం, నీలిరంగులో మంట కాకుండా రంగు మారి మసి వస్తాయి. ఇలా రావడం వల్ల కార్బన్ మోనాక్సైడ్ కూడా రిలీజ్ అవుతుంది. దీనిని సాల్వ్ చేయడానికి ఏం చేయాలంటేమంటని సెట్ చేయడంగ్యాస్ స్టౌపై వండినప్పుడు గిన్నెలు నల్లగా మారుతున్నాయంటే దానికి కారణం మంట సరిగ్గా రాకపోవడమే. అందుకే, ఎప్పుడు కూడా బ్లూ రంగులోనే మంట వచ్చేలా చూసుకోండి. వేరే రంగులో మంట వస్తుంటే స్టౌ ప్రాబ్లమ్ ఉందని గుర్తుంచుకోండి. దీనికోసం వెంటన్నే బర్నర్స్, క్యాప్స్ క్లీన్ చేయాలి.'మా కుటుంబం కష్టంలో ఉన్నప్పుడు ఆయన చేసిన సాయం మరిచిపోలేం'.. జెన్సెన్ హువాంగ్‌పై భారతీయ ఉద్యోగిని ప్రశంసలుబర్నర్ క్లీన్ చేయడంబర్నర్ క్లీన్, రింగ్స్‌ని క్లీన్ చేయాలి. కొన్నిసార్లు అన్నం, పాలు, పప్పు వంటివి పొంగడం వల్ల అవి బర్నర్స్ నుంచి లోపలికి వెళ్లి అక్కడ జిడ్డు, చెత్తలా పేరుకుపోతాయి. దీని వల్ల గాలి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి పసుపు మంట వస్తుంది. అందుకే, ఎప్పటికప్పుడు వీటిని క్లీన్ చేయండి. వీలైనంత వరకూ పొంగకుండా వంట చేయండి. దీనికోసం మీరే ఓ సారి బర్నర్స్ తీసి లోపల కూడా ఏవైనా వ్యర్థాలు ఉన్నాయో చూడాలి. బర్నర్స్‌లోని రంధ్రాల్లో ఆహారం తాలుకూ పదార్థాలు ఉన్నాయేమో చూడాలి. తర్వాత వాటిని క్లీన్ చేయాలి. దీనికోసం బర్నర్స్‌ని ముందుగా నీటిలో నానబెట్టాలి. ఆ తర్వాత ఓ పాతబడిన బ్రష్‌తో రంధ్రాలని సరిగ్గా క్లీన్ చేయాలి. దీంతో రంధ్రాల్లోని ఆహార పదార్థాలు పోయి మంట సరిగ్గా వస్తుంది. బర్నర్స్‌ని క్లీన్ చేశాక మళ్ళీ వాటిని శుభ్రంగా తుడిచిన తర్వాతే మళ్ళీ వాటిని వాడాలి.

గ్యాస్ తగ్గినప్పుడు కూడాసాధారణంగా సిలిండర్‌లో గ్యాస్ అయిపోయే ముందుఈ సమస్య ఎక్కువగా వస్తుంది. కాబట్టి, ఈ సమస్య ఉంటే గనుక వెంటనే సిలిండర్ అయిపోతుందని గుర్తుంచుకోండి. అలాంటప్పుడు మీరు త్వరగా గిన్నెల్ని క్లీన్ చేయాలంటే కొద్దిగా నూనెలో కొద్దిగా సర్ఫ్ వేసి కలిపి దానిని గిన్నెకి రాయండి. దీంతో పొగ పట్టినా కూడా మళ్ళీ వాటిని ఈజీగా క్లీన్ చేయగలుగుతాం. అయితే మరీ ఎక్కువగా వాడొద్దు. అలానే ఇలాంటి టైమ్‌లో ముందుగానే గిన్నెలు పాడవ్వకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలి.కడిగిన వెంటనే గిన్నెల్ని పొయ్యిపై పెట్టినా కూడా సమస్యేకడిగిన వెంటనే తడిగా ఉండే గిన్నెల్ని మనం స్టౌపై పెడితే మంటకి ఆ గిన్నెలు త్వరగా మసి పెడుతుంటాయి. కాబట్టి, అలా కాకుండా గిన్నెల అడుగు భాగాన్ని పూర్తిగా పొడిగుడ్డతో తుడవండి. దీంతో చాలా వరకూ మనకి గిన్నె మసి పట్టకుండా ఉంటుంది. ప్రతీసారి ఇది ఫాలో అవ్వండి. అలానే కొంతమంది అలానే గిన్నెల్ని పెట్టడం వల్ల నీరు బర్నర్ నుంచి లోపలికి పడుతుంది. అది కూడా సమస్యగా మారుతుందని గుర్తుంచుకోండి.

బర్నర్ గొట్టాలని క్లీన్ చేయడంకొన్నిసార్లు బర్నర్ కింద ఉండే గొట్టం లోపల దుమ్ము, ధూళి కణాలు పేరుకుపోయినా లేదా ఏవైనా పురుగులు ఉన్నా కూడా మంట సరిగ్గా రాక పొగ వచ్చి గిన్నెలకి మసి అంటుకుంటుంది. అలా కాకుండా ఉండాలంటే ముందుగా ఆ గొట్టాలని క్లీన్ చేయండి. దీంతో మంట సరిగా వస్తుంది. దీనికోసం మెల్లిగా మీకు వీలైతేనే వాటిని క్లీన్ చేయండి. మీకు తెలియకపోతే మెకానిక్‌ని పిలిపించడం మంచిది.అన్నీ ప్రయత్నించినాఅయితే, ఇక్కడ ఓ విషయాన్ని గమనించాలి. ఇన్ని ప్రయత్నాలు చేసినా సమస్య సాల్వ్ కాకపోతే వెంటనే మెకానిక్ కాంటాక్ట్ అవ్వడం బెటర్. ఎందుకంటే లోపల మనకి తెలియని



ప్రాబ్లమ్ ఉండొచ్చు. వారు చెక్ సమస్యని సాల్వ్ చేయగలుగుతారు. అయితే, గిన్నెలకి మసి పడుతుంది. అంతేగా, వంట అయితే బానే అవుతుందని అలానే వంట చేస్తే అది ఫ్యూచర్‌లో పెద్ద సమస్యగా మారుతుంది. అందుకే, ముందుగా చిన్న సమస్యగా ఉన్నప్పుడే ప్రాబ్లమ్‌ని సెట్ చేయండి. దీంతో మనకి మంట పెద్దగా వస్తుంది. ఇబ్బంది లేకుండా ఉంటుంది.

ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని ఎంత వరకు పాటించాలనేది, విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.?

దౌల్తాబాద్ పట్టణంలో చేయూత పెన్షన్ల పంపిణీ

- కొత్తగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను అందజేసిన పాలకవర్గం, వార్డు సభ్యులు గౌస్



హత్నూర,నవంబర్18 : హత్నూర మ ండలం దౌల్తాబాద్ పట్టణంలో బుధవారం నూ తనంగా మంజూరైన పెన్షన్ పత్రాలను లబ్ధిదా రులకు గ్రామ పంచాయతీ పాలకవర్గం,వార్డు సభ్యులు మహమ్మద్ గౌస్ పాషా పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు గౌస్ మా ట్లాడుతూ పేదలు,వృద్ధులు,వితంతువులు, దివ్యా ంగులు,ఒంటరి మహిళలకు ఆర్థిక బరిసా క ల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నా రు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అ ందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా యకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉం దన్నారు.పెన్షన్లు కేవలం ఆర్థిక సహాయం మా త్రమే కాకుండా నిరుపేద కుటుంబాలు ఆత్మ గౌ రవంతో జీవించేందుకు బరోసా లాంటిదన్నారు

చెన్నూర్ నియోజకవర్గంలో ప్రొటోకాల్ పాటించని అధికరులు



చెన్నూర్, నవంబర్ 18. : చెన్నూర్ ని యోజకవర్గంలో పలు మండల అధ్యక్షులు, ఉ పాధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియో జకవర్గ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, చెన్నూరు గ్రా మ సర్పంచులు ఉపసర్పంచులు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎ స్సీ సెల్ అధ్యక్షులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు, మ హిళా అధ్యక్షులు, మైనార్టీ అధ్యక్షులు, నాయకు లు, గ్రామ శాఖ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, టౌన్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ అనుసంద నాయకులు, చెన్నూర్ నియోజకవర్గ లో ఏ ప్రోగ్రాం ఉన్న, ఏ అధికార కార్యక్రమం ఉన్న, కనీస ఇన్ఫర్మేషన్ లేకుండా, కార్యక్రమా న్ని నిర్వహిస్తున్న అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చెన్నూర్ నియోజకవర్గంలో, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు గాని నాయకుల కు, అధికార కార్యక్రమాలు, కనీస ఇన్ఫర్మేషన్ లేకుండా చేస్తున్నారు. ఇలాంటి దౌర్భాగ్యం మన చెన్నూరు నియోజకవర్గం లో ఏర్పడింది. ఒక్క మంత్రి నియోజకవర్గంలో ఇలా ఉంటే, మిగతా నియోజకవర్గంలో పరిస్థితి ఏంటి అని ప్రజలు అనుకుంటున్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్య కర్తలను గుర్తించడంలో విఫలమైన మంత్రి, అధికార దాహంతో పార్టీలో చేరిన వ్యక్తులు మంత్రికి దగ్గరలో ఉన్నారని వినికిడి, అధికారా ప్రతిఫలం పొందడానికి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చినటువంటి, వారికి వారికి ఇంపార్టెన్స్ ఇస్తు న్నారు. కష్టకాలం నుండి ప్రతిపక్షాన్ని ఎదుర్కొని వచ్చినటువంటి కాంగ్రెస్ నాయకులను, కార్యక ర్తలను పక్కన పడుతున్నారని, గుసగుసలాడు తున్నటువంటి చెన్నూర్ ప్రజలు, మంత్రికి అతి దగ్గరలా ఉన్న నాయకులను ఒకలా, కార్యకర్తల ను ఒక్కలా చూస్తున్నారుని, నాయకులు వాపో తున్నారు. ఇలా ఉంటే చెన్నూర్ నియోజకవర్గం లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టమని ప్రజ లు అనుకుంటున్నారు.

గౌరవం దక్కని పదవులెందుకు..మోకాళ్లపై ఉప సర్పంచుల కదనభేరి!

- ప్రొటోకాల్ విస్మరణపై బైంసా ప్రజాప్రతినిధుల కన్నెర్ర.. ఎంపీడీవో కార్యాలయం ఎదుట హోరెత్తిన నినాదాలు



ముధోల్ ఆర్సీ (బైంసా),నవంబర్ 18 : గ్రామ పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న తమకు తగిన గుర్తింపు,గౌరవం దక్కడం లేదని ఆరోపి స్తూ బైంసా మండలంలోని ఉప సర్పంచులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. అభివృద్ధి వేదిక సభ్యులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం వద్ద మోకాళ్లపై కూర్చొని నినాదాలు చేస్తూ తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎం పీఓకి అందజేశారు.ప్రొటోకాల్ విస్మరణపై ని ప్పులు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కృ ష్ణమూర్తి (మహాగాం) మాట్లాడుతూ.. గ్రామాల్లో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలు, శంకుస్థాప నలు,ప్రారంభోత్సవాల్లో ప్రజాప్రతినిధులైన ఉప సర్పంచ్‌లకు ప్రొటోకాల్ ప్రకారం తగిన గౌరవ ం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్ర జా సమస్యల పరిష్కారంలో ముందుండే తమ ను అధికారులు విస్మరించడం సరికాదని అన్నా రు.అభివృద్ధి వేదిక సూచనలకు ప్రాధాన్యత ఇవ్వాలి గ్రామాల్లో అమలవుతున్న వివిధ అభివృ ద్ధి,సంక్షేమ పథకాల పురోగతిపై సంబంధిత శా ఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే గ్రామాల సమగ్రాభివృద్ధి విషయంలో 'అభివృద్ధి వేదిక' చే సే సూచనలకు ప్రాధాన్యత.ఇవ్వాలని, నిధుల కే టాయింపులో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.తమ సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోక పోతే ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామ ని హెచ్చరించారు.కదలివచ్చిన ఉప సర్పంచు లు ఈ నిరసన కార్యక్రమంలో మండల ఉపాధ్య క్షులు గోణేకర్ శంకర్, కార్యదర్శి పెర్తన్‌పెల్లి శ్రీ నివాస్ (ఇలేగాం), సిరల ఉప సర్పంచ్ వాగ్మారే దిగంబర్, బైంసా మండల పలు గ్రామాల ఉప సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ కోసం కాంట్రాక్ట్ అధ్యాపకుల సమరశంఖం..

- బాసర ఆర్జీయూకేటీలో నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు
- 21న పరిపాలనా భవనాల ఎదుట మహాధర్నాకు పిలుపు



ముధోల్ ఆర్సీ(బాసర),నవంబర్ 18 : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యా పకుల సంఘం (యూటీఏసీ) పిలుపుమేరకు బా సర ఆర్జీయూకేటీలో బుధవారం కాంట్రాక్ట్ అ ధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు, బో ధనకు హాజరవుతూ నిరసన తెలిపారు.ఈ సం దర్భంగా రాష్ట్ర అన్ని విశ్వవిద్యాలయాల కాంట్రా క్ట్ అధ్యాపకుల ఉద్యమ కార్యాచరణ కమిటీ ప్రధాన కార్యదర్శి, బాసర ఆర్జీయూకేటీ అధ్యాప కుడు డాక్టర్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ంలోని 12 విశ్వవిద్యాలయాల్లో ఏళ్లుగా కాం ట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తూ ఉన్నత విద్యాభివృద్ధికి విశేష సేవలందిస్తున్న అధ్యాపకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రెగ్యులర్ అధ్యాపకుల నియామక ప్రక్రి యను ప్రభుత్వం వేగవంతం చేస్తుండగా, మరో వైపు దశాబ్దాలుగా సేవలందిస్తున్న తమ భవిష్య త్తు ప్రశ్నార్థకంగా మారడం ఆందోళన కలిగిస్తో ందన్నారు.ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ ని అమలు చేయడంతో పాటు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అ ధ్యాపకులను రెగ్యులరైజేషన్ లేదా అబ్జార్షన్ ద్వారా క్రమబద్ధీకరించాలని, అందరికీ యూజీ సీపీ స్కేల్స్ అమలు చేయాలని కోరారు. తమ సేవలకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ఆందోళన కార్య క్రమాల్లో భాగంగా గురువారం (19న) 'మార్చ్ టువర్డ్స్ రెగ్యులరైజేషన్' పేరుతో ఆయా విశ్వవి ద్యాలయాల్లో నిరసన ర్యాలీలు, శుక్రవారం (20 న) మానవహారాలు,శనివారం (21న) విశ్వవి ద్యాలయ పరిపాలనా భవనాల ఎదుట మహా ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సంఘ భేదాలు, వ్యక్తిగత విభేదాలు వీడి 12 విశ్వవిద్యా లయాల కాంట్రాక్ట్ అధ్యాపకులందరూ ఈ శాం తియుత ఉద్యమంలో ఐక్యంగా పాల్గొని విజయ వంతం చేయాలని ఉద్యమ కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది.కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సాయికృష్ణ,డాక్టర్ వినోద్,డాక్టర్ అజ య్,డాక్టర్ దేవరాజు,డాక్టర్ విజయ్‌కుమార్, ర వి, వినయ్, చరణ్‌రెడ్డి,సతీష్‌కుమార్, తిలక్‌రెడ్డి, శ్రీకాంత్, హరికృష్ణ, ప్రభాకర్, భానుప్రియ, శిరీ ష,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

వాయు కాలుష్యానికి చెక్ పెడితే.. ఏటా 90 లక్షల ప్రాణాలను కాపాడొచ్చు.. అధ్యయనంలో వెల్లడి..



ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్దేశిం చిన గాలి నాణ్యత ప్రమాణాలను అమలు చేస్తే ఏటా 90 లక్షలకు పైగా మరణాలను నివారిం చవచ్చని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో వాయు కాలుష్యం కార ణంగా సంభవిస్తున్న అకాల మరణాలను గణనీ యంగా తగ్గించవచ్చని తెలిపింది. వాయు కాలు ష్యాన్ని నియంత్రించడం ద్వారా లక్షలాది మంది ప్రాణాలను కాపాడడమే కాకుండా, గుండె జబ్బులు, పక్షవాతం, ఊపిరితిత్తుల వ్యాధులు, డిమెన్షియా వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యల ను కూడా తగ్గించవచ్చని పరిశోధకులు వెల్లడి ంచారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు 136 తక్కువ, మధ్య ఆదాయ దేశాలకు సంబంధించిన వాయు కాలుష్యం, జనాభా, ఆరోగ్య గణాంకాలను విశ్లేషించారు. ఈ అధ్యయనం ఎన్విరాన్‌మెంట్ ఇంటర్నేషనల్ జర్నల్‌లో ప్రచురితమైంది.పీఎం 2.5 అంటే..? ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం పీఎం2.5 వార్షిక సగటు పరిమాణం ప్రతి ఘనపు మీటరు గాలిలో 5 మైక్రోగ్రాములకు, నైట్రోజన్ డయాక్సైడ్ (ఎన్ఓ2) పరిమాణం 10 మైక్రోగ్రాములకు మించకూడదు. పీఎం2.5 అనేవి 2.5 మైక్రాన్లు లేదా అంతకంటే తక్కువ పరిమాణంలో ఉండే అతి సూక్ష్మ ధూళి కణాలు. వాహనాల పొగ, విద్యుత్ కేంద్రాలు, పారిశ్రామి క కార్యకలాపాలు, నిర్మాణ పనులు, ఇంధనాల దహనం వీటి ఉత్పత్తికి ప్రధాన కారణాలు. నై ట్రోజన్ డయాక్సైడ్ ప్రధానంగా శిలాజ ఇంధ నాల దహనం, డీజిల్ వాహనాల పొగ, పరిశ్ర మలు, గ్యాస్ స్టవ్‌లు, హీటర్ల నుంచి వెలువడు తుంది. పీఎం2.5 స్థాయిలను ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన పరిమితికి తగ్గిస్తే ఏటా సు మారు 94 లక్షల మరణాలను నివారించవచ్చని లేదా వాయిదా వేయవచ్చని అధ్యయనం అం చనా వేసింది.తక్కువ స్థాయి లక్ష్యాలతోనూ ప్ర యోజనం..అదే విధంగా నైట్రోజన్ డయాక్సైడ్ కాలుష్యాన్ని నిర్దేశిత స్థాయికి తగ్గిస్తే మరో 11 లక్షల మరణాలను నివారించవచ్చని తెలిపింది. తక్కువ స్థాయి లక్ష్యాలను సాధించినా గణనీయ మైన ప్రయోజనాలు ఉంటాయని, పీఎం2.5 కారణంగా సంభవించే మరణాల్లో సుమారు 66 లక్షలు, నైట్రోజన్ డయాక్సైడ్ కారణంగా సంభవించే మరణాల్లో 4.35 లక్షలను తగ్గిం చవచ్చని పరిశోధకులు పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణతో కొత్తగా నమోదయ్యే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి (సీఓపీడీ) కేసులు 28 లక్ష లు, డిమెన్షియా కేసులు 11 లక్షలు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులకు సంబంధిం చిన వ్యాధి కేసులు 73 లక్షలు, పక్షవాతం కేసు లు 23 లక్షల వరకు తగ్గే అవకాశం ఉందని అంచనా వేశారు. సూక్ష్మ ధూళి కణాలు ఊపిరి తిత్తుల్లోకి ప్రవేశించి వాపును కలిగించడంతో పాటు రక్తనాళాలు, గుండె సంబంధిత వ్యవస్థపై ప్రభావం చూపుతాయని వివరించారు.ఆర్థికం గా కూడా భారీగా ఆదా..కాలుష్య నియంత్రణ వల్ల ఆరోగ్య ప్రయోజనాలతోపాటు ఆర్థికంగా కూడా భారీ ఆదా సాధ్యమవుతుందని అధ్యయ నం వెల్లడించింది. పీఎం2.5 మార్గదర్శకాలను అమలు చేస్తే గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన ప్రత్యక్ష వైద్య ఖర్చుల్లో ఏటా 11.8 బిలియన్ డాలర్లు, పక్షవాతం చికిత్సకు 5.9 బిలియన్ డాలర్లు, డిమెన్షియా చికిత్సకు 8.6 బిలియన్ డాలర్లు ఆదా చేయవచ్చని అంచనా వేసింది. వేగంగా పట్టణీకరణ, ఆర్థిక అభివృద్ధి, వ్యక్తిగత వాహనాల వినియోగం పెరగడం తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో వాయు కాలుష్యం తీవ్రతకు కారణమవుతున్నా యని పరిశోధకులు తెలిపారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ అన్నాలన్ నవారత్నం మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధిక బహిరంగ వాయు కాలుష్యం ఉన్న దేశాల్లో డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాలను అమలు చేస్తే ప్రాణాలను కాపాడడంతోపాటు ఆర్థిక, సామాజి క ప్రయోజనాలు కూడా లభిస్తాయని పేర్కొన్నా రు. రవాణా వ్యవస్థ, పట్టణ ప్రణాళిక, ఇంధన విధానాల్లో మార్పులు తీసుకురావడం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించవచ్చని డా క్టర్ హనీన్ క్రీస్ అభిప్రాయపడ్డారు. వేగంగా పట్టణీకరణ, ఆర్థిక అభివృద్ధి, వ్యక్తిగత వాహ నాల వినియోగం పెరగడం తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో ఆర్థిక అభివృద్ధికి ఆటంకం కలగకుండా ఆరోగ్యకర మైన సమాజాన్ని నిర్మించేందుకు కాలుష్య నియ ంత్రణ కీలకమని పరిశోధకులు స్పష్టం చేశారు.

పండుగల అనంతరం హార్మోన్లలో మార్పులు వస్తాయా.. ఆరోగ్యంగా ఉండేందుకు ఏం చేయాలి..?



దీపావళి పండుగ సమయంలో కుటుంబ సభ్యు లతో కలిసి విందులు, వేడుకలు, ఆలస్యంగా నిద్రపోవడం సాధారణం. పండుగ ముగిసిన తర్వాత కొంతమంది మహిళల్లో అలసట, కడు పు ఉబ్బరం, నిద్రలేమి, మానసిక స్థితిలో మా ర్పులు, నెలసరి లక్షణాల్లో తేడాలు కనిపిస్తాయి. కొన్ని రోజుల పాటు ఎక్కువగా తినడం, ఆలస్య ంగా నిద్రపోవడం హార్మోన్ల ఆరోగ్యంపై ప్రభావ ం చూపుతాయా అనే సందేహం కలుగుతుంది. మెదడు, అండాశయాల మధ్య ఈస్ట్రోజెన్, ప్రొ జెస్టెరాన్ వంటి హార్మోన్ల ద్వారా జరిగే సంకేతా ల ఆధారంగా నెలసరి చక్రం నియంత్రించబ డుతుంది. ఒత్తిడి, నిద్ర, పోషకాహారం, వ్యాయా మం ఈ వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. అ యితే కొన్ని రోజులు తీపి పదార్థాలు తినడం, ఆలస్యంగా నిద్రపోవడం వల్ల తప్పనిసరిగా హార్మోన్ల అసమతుల్యత ఏర్పడదు. పండుగ తర్వాత ప్రత్యేకంగా శరీరాన్ని శుద్ధి చేసే ప్రక్రి యలు లేదా హార్మోన్లను సరిచేసే కార్యక్రమాలు అవసరం లేదు. ఆరోగ్యకరమైన దినచర్యకు తిరిగి రావడమే సరైన మార్గం.తీపి పదార్థాలను అధికంగా తింటే.. పండుగ భోజనాల్లో తీపి పదార్థాలు, శుద్ధి చేసిన పిండి పదార్థాలు, వేయించిన చిరుతిళ్లు, అధిక కేలరీల ఆహారం ఎక్కువగా ఉంటాయి. భోజన సమయాలు మారడం, శారీరక శ్రమ తగ్గడం కూడా జరుగు తుంది. అప్పుడప్పుడు ఇలాంటి ఆహారం తీసు కోవడం వల్ల పెద్దగా ఇబ్బంది లేకపోయినా, ఈ అలవాట్లు ఎక్కువకాలం కొనసాగితే రక్తంలో చక్కెర వినియోగం, ఇన్సులిన్ పనితీరు, శరీరం లోని వాపు ప్రక్రియలపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా పీసీఓఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత జీవక్రియ, పునరుత్పత్తి సమస్యలకు కారణమవుతుంది. ఆలస్యంగా నిద్రపోవడం, ప్రయాణాలు, మారిన నిద్ర సమయాలు శరీర నిద్ర క్రమాన్ని దెబ్బతీస్తాయి. 35 అధ్యయనా లను పరిశీలించిన సమీక్షలో నిద్ర సమస్యలకు, నెలసరి సమస్యలకు మధ్య సంబంధం ఉన్నట్లు గుర్తించారు. అలాగే తీవ్రమైన లేదా దీర్ఘకాలిక ఒత్తిడి అండోత్సర్గం, నెలసరి క్రమబద్ధతకు సంబంధించిన హార్మోన్ల సంకేతాలపై ప్రభావం చూపుతుంది. 41 అధ్యయనాల సమీక్షలో మానసిక ఒత్తిడికి, నెలసరి క్రమరాహిత్యాలకు మధ్య సంబంధం ఉన్నట్లు వెల్లడైంది. అయితే ఒక్క వారం ఒత్తిడికి గురైనంత మాత్రాన నెలసరి ఆలస్యమవుతుందని భావించకూడదు. జీర్ణ వ్యవస్థకు, మెదడుకు ఏంటి సంబంధం..? జీర్ణవ్యవస్థ, మెదడు మధ్య నిరంతర సంబంధం ఉంటుంది. ఆహారపు అలవాట్లు మారడం, నిద్ర తగ్గడం, ఒత్తిడి పెరగడం వల్ల జీర్ణక్రియ, పేగు ల ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. పండ్లు, కూరగాయలు, పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. దినచర్య మారిన తర్వాత కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్య లు, అలసట, చిరాకు, ఆందోళన, ఏకాగ్రత తగ్గ డం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరి లో మొటిమలు, చర్మంపై జిడ్డు పెరగడం, నెలసరి నొప్పులు, రొమ్ములో సున్నితత్వం వంటి మార్పు లు ఉంటాయి. ఆరోగ్యకరమైన దినచర్య కోసం ప్రతిరోజూ కనీసం ఏడు గంటలు నిద్రపోవాలి. నిద్రపోయే, మేల్కొనే సమయాలను క్రమబద్ధం గా ఉంచుకోవాలి. సంపూర్ణ ధా న్యాలు, పప్పు లు, కూరగాయలు, పండ్లు, ప్రోటీ న్, గింజల తో కూడిన సమతుల్య ఆహారం తీసు కోవాలి. నడక, సైక్లింగ్, ఈత లేదా యోగా వం టి వ్యా యామాలు చేయాలి. తగినంత నీరు తాగుతూ ధ్యానం, శ్వాస వ్యాయామాలతో ఒత్తిడిని తగ్గిం చుకోవాలి. నెలసరి తేదీలు, చక్ర ం వ్యవధి, రక్తస్రావం తీరు, ఇతర లక్షణాలను నమోదు చేసుకోవడం ఉపయోగకరం.కఠిన నియమాలు అవసరమా..?పండుగ సమయంలో తీసుకున్న ఆహారానికి పరిహారంగా కఠినమైన ఆహార నియమాలు, అతిగా వ్యాయామం చేయడం లేదా శరీరాన్ని శుద్ధి చేసే కార్యక్రమాలు చేపట్ట కూడదు. అప్పుడప్పుడు ఇష్టమైన ఆహారం తీసు కున్నంత మాత్రాన హార్మోన్ల ఆరోగ్యం దెబ్బతి నదు. అయితే వరుసగా కొన్ని నెలలు నెలసరి రాకపోవడం, అసాధారణంగా అధిక రక్తస్రావ ం, తీవ్రమైన నెలసరి నొప్పులు, మొటిమలు లే దా అసాధారణంగా వెంట్రుకలు పెరగడం వం టి లక్షణాలు కొనసాగితే స్త్రీ వైద్య నిపుణులను సంప్రదించాలి. పీసీఓఎస్, థైరాయిడ్ సమస్య లు, ఎండోమెట్రియోసిస్ వంటి పరిస్థితులు నెలసరి క్రమంలో మార్పులకు కారణం అవుతా యి. అసలు కారణాన్ని గుర్తించేందుకు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. వైద్యుల సలహా లేకుండా పోషక పదార్థాలు వాడడం లేదా కఠినమైన ఆహార నియమాలు పాటించడం సరి కాదు. పండుగలను అపరాధ భావన లేకుండా ఆనందించాలి.పండుగ సమయంలో తీసుకున్న పునరుత్పత్తి ఆరోగ్యానికి ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య జీవనశైలిని కొనసాగించడమే మహిళల హార్మోన్ల,సమయాలను క్రమబద్ధం గా ఉంచుకోవాలి. సంపూర్ణ ధా న్యాలు, పప్పు లు, కూరగాయలు, పండ్లు, ప్రోటీ న్, గింజల తో కూడిన సమతుల్య ఆహారం తీసు కోవాలి. సంపూర్ణ ధా న్యాలు, పప్పు లు, కూరగాయలు, పండ్లు, ప్రోటీ న్, గింజల తో కూడిన సమతుల్య ఆహారం తీసు కోవాలి. నడక, సైక్లింగ్, ఈత లేదా యోగా వం టి వ్యా యామాలు చేయాలి. తగినంత నీరు తాగుతూ ధ్యానం, శ్వాస వ్యాయామాలతో ఒత్తిడిని తగ్గిం చుకోవాలి. నెలసరి తేదీలు, చక్ర ం వ్యవధి, రక్తస్రావం తీరు, ఇతర లక్షణాలను నమోదు చేసుకోవడం ఉపయోగకరం.కఠిన నియమాలు అవసరమా..?నెలలు నెలసరి రాకపోవడం, అసాధారణంగా అధిక రక్తస్రావం, తీవ్రమైన నెలసరి నొప్పులు, మొటిమలు వైద్యుల సలహా లేకుండా పోషక పదార్థాలు వాడడం లేదా కఠినమైన ఆహార నియమాలు పాటించడం సరి కాదు. పండుగలను అపరాధ భావన లేకుండా ఆనందించాలి. పండుగ సమయంలో తీసుకున్న ఆహారానికి పరిహారంగా కఠినమైన ఆహార నియమాలు, అతిగా వ్యాయామం చేయడం లేదా శరీరాన్ని శుద్ధి చేసే కార్యక్రమాలు చేపట్ట కూడదు. అప్పుడప్పుడు ఇష్టమైన ఆహారం తీసు కున్నంత మాత్రాన హార్మోన్ల ఆరోగ్యం దెబ్బతి నదు. అయితే వరుసగా కొన్ని నెలలు నెలసరి రాకపోవడం, అసాధారణంగా అధిక రక్తస్రావ ం, తీవ్రమైన నెలసరి నొప్పులు, మొటిమలు లే దా అసాధారణంగా వెంట్రుకలు పెరగడం వం టి లక్షణాలు కొనసాగితే స్త్రీ వైద్య నిపుణులను సంప్రదించాలి. పీసీఓఎస్, థైరాయిడ్ సమస్య లు, ఎండోమెట్రియోసిస్ వంటి పరిస్థితులు నెలసరి క్రమంలో మార్పులకు కారణం అవుతా యి. అసలు కారణాన్ని గుర్తించేందుకు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. వైద్యుల సలహా లేకుండా పోషక పదార్థాలు వాడడం లేదా కఠినమైన ఆహార నియమాలు పాటించడం సరి కాదు. పండుగలను అపరాధ భావన లేకుండా ఆనందించాలి. పోషకాహారం, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, శారీరక శ్రమతో కూడిన

తుది జట్టు ఎంపిక గిల్‌దే!

సిరాజ్ స్థానంపై ఉత్కంఠ.. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ స్పష్టత



న్యూజిలాండ్‌తో తొలి టెస్టుకు భారత తుది జట్టు ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. తుది జట్టులో ఎవరికి చోటు కల్పించాలన్న నిర్ణయం కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌దేనని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ స్పష్టం చేశారు. ముఖ్యంగా పేసర్ మహమ్మద్ సిరాజ్ జట్టులో ఉంటాడా లేదా అన్న ప్రశ్నకు ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు.సిరాజ్ ప్రపంచస్థాయి బౌలర్ అని, భారత జట్టు తరఫున ఎన్నో సందర్భాల్లో తన ప్రతిభను నిరూపించుకున్నాడని మోర్కెల్ ప్రశంసించారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు భారత బౌలింగ్ విభాగంలో 20 వికెట్లు తీసే సామర్థ్యం ఉందని ఇప్పటికే చెప్పినట్లు వెల్లడించారు. అయితే తుది నిర్ణయం మాత్రం కెప్టెన్ గిల్ తీసుకుంటారని పేర్కొన్నారు. న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో భారత్ నలుగురు పేసర్లతో బరిలోకి దిగనుంది. జస్ప్రీత్ బుమ్రా నేతృత్వంలోని బౌలింగ్ విభాగంలో సిరాజ్, ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్ మధ్య పోటీ నెలకొంది. పిచ్ పరిస్థితులు, బౌలర్ల సామర్థ్యం, బ్యాటింగ్ సహకారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తుది కూర్పును నిర్ణయించనున్నారు.వెల్లింగ్టన్‌లో నవంబర్ 19 నుంచి తొలి టెస్టు ప్రారంభం కానుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలను మెరుగుపరుచుకోవాలంటే ఈ సిరీస్ భారత్‌కు కీలకం కానుంది.

ధోనీకి రుతురాజ్ భావోద్వేగ లేఖ

'మీరు ఎప్పటికీ మా తలా.. మా నాయకుడు' అంటూ ప్రశంసలు



భారత క్రికెట్ దిగ్గజం, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఆ జట్టు ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ భావోద్వేగ సందేశం అందించాడు. ధోనీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపాడు. 'మీరు ఎప్పటికీ మా తలా.. మా కెప్టెన్, మా నాయకుడు' అంటూ తన అభిమానాన్ని చాటుకున్నాడు. ధోనీతో కలిసి ఆడిన అనుభవాలు, ఆయన నుంచి నేర్చుకున్న విషయాలను గుర్తుచేసుకుంటూ రాసిన సందేశం అభిమానులను ఆకట్టుకుంటోంది. 2019లో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చినప్పటి నుంచి ధోనీ తనకు ఎంతో ప్రోత్సాహం అందించారని రుతురాజ్ పేర్కొన్నాడు. జట్టులో యువ ఆటగాడిగా అడుగుపెట్టిన సమయంలో తన ప్రతిభను గుర్తించి అవకాశాలు కల్పించడంలో ధోనీ పాత్ర ఎంతో ఉందని తెలిపాడు. ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి, ఆటపై ఏకాగ్రత ఎలా నిలబెట్టుకోవాలి, విజయాలు వచ్చినప్పుడు ఎలా ఉండాలి, పరాజయాలను ఎలా స్వీకరించాలి అనే విషయాలను ఆయన నుంచి నేర్చుకున్నానని గుర్తుచేసుకున్నాడు.ధోనీ నాయకత్వంలోని ప్రత్యేకతను రుతురాజ్ తన సందేశంలో ప్రస్తావించాడు. ఎన్నో విజయాలు సాధించినప్పటికీ ఆయనలో అహంకారం కనిపించదని, జట్టులోని ప్రతి ఆటగాడికి సమాన ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నాడు. యువ ఆటగాళ్లకు స్వేచ్ఛనిస్తూ వారి సామర్థ్యాన్ని బయటకు తీసుకురావడంలో ధోనీకి ప్రత్యేకమైన నైపుణ్యం ఉందని ప్రశంసించాడు. ఆటగాళ్లపై నమ్మకం ఉంచడం, కష్టసమయాల్లో వారికి అండగా నిలవడం ఆయన నాయకత్వంలోని గొప్ప లక్షణాలని వివరించాడు.ధోనీతో కలిసి డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోవడం, మైదానంలో ఆడటం, ఆయన నుంచి విలువైన సలహాలు పొందడం తన క్రికెట్ జీవితంలో మరిచిపోలేని అనుభవాలని రుతురాజ్ పేర్కొన్నాడు. ముఖ్యంగా తన కెరీర్‌లో ఎదురైన ఒడిదుడుకుల సమయంలో ధోనీ ఇచ్చిన ప్రోత్సాహం ఎంతో ఉపయోగపడిందని తెలిపాడు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించడం ద్వారా మరింత ఆత్మవిశ్వాసంతో ఆడేలా చేశారని గుర్తుచేసుకున్నాడు.**సీఎస్‌కే విజయాల్లో ధోనీ ముద్ర**చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ధోనీ అందించిన సేవలు అపారమైనవి. ఆయన నాయకత్వంలో ఆ జట్టు ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్‌లు కైవసం చేసుకుంది. జట్టు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న సందర్భాల్లోనూ ధోనీ తన నాయకత్వంతో ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపాడు. మైదానంలో ప్రశాంతంగా వ్యవహరిస్తూ కీలక సమయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అందుకే అభిమానులు ఆయనను ప్రేమగా 'తలా' అని పిలుచుకుంటారు.ధోనీ నాయకత్వంలో ఆడిన అనేక మంది యువ ఆటగాళ్లు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఆటగాళ్లలోని ప్రతిభను గుర్తించి సరైన సమయంలో అవకాశాలు ఇవ్వడం ఆయన ప్రత్యేకత. జట్టు విజయం సాధించినప్పుడు ఆటగాళ్లకు క్రెడిట్ ఇవ్వడం, ఓటమి ఎదురైనప్పుడు బాధ్యతను స్వీకరించడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. ఈ లక్షణాలే ధోనీని మిగతా నాయకుల నుంచి ప్రత్యేకంగా నిలబెట్టాయి.**వారసుడిగా రుతురాజ్‌పై బాధ్యత**ధోనీ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ నాయకత్వ బాధ్యతలు రుతురాజ్ గైక్వాడ్‌కు దక్కాయి. ధోనీ నిర్మించిన జట్టు సంప్రదాయాన్ని కొనసాగించడం ఆయన ముందున్న ప్రధాన సవాలు. జట్టులోని సీనియర్ ఆటగాళ్ల అనుభవాన్ని ఉపయోగించుకుంటూ యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పించడం ద్వారా చెన్నైని విజయపథంలో నడిపించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. ధోనీ నుంచి నేర్చుకున్న నాయకత్వ లక్షణాలను మైదానంలో అమలు చేయడం ద్వారా తనదైన ముద్ర వేయాలని రుతురాజ్ భావిస్తున్నాడు.ధోనీ ఆటగాడిగా జట్టులో కొనసాగకపోయినా ఆయన అనుభవం, సలహాలు చెన్నై సూపర్ కింగ్స్‌కు ఉపయోగపడతాయని అభిమానులు ఆశిస్తున్నారు.

ఒక ఆటగాడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం నాయకుడిగా, మార్గదర్శిగా జట్టుపై చెరగని ముద్ర వేసింది. ఆటకు వీడ్కోలు పలికినా అభిమానుల హృదయాల్లో ఆయన స్థానం మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమే. ధోనీకి రుతురాజ్ అందించిన భావోద్వేగ సందేశం ఇద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పింది. గురువు నుంచి నేర్చుకున్న పాఠాలను గుర్తుచేసుకుంటూ శిష్యుడు కృతజ్ఞతలు తెలపడం అభిమానులను ఆకట్టుకుంటోంది. క్రికెట్‌లో విజయాలు, రికార్డులు మాత్రమే కాదు.. ఆటగాళ్ల మధ్య ఉండే అనుబంధాలు, పరస్పర గౌరవం కూడా చిరస్థాయిగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా మరోసారి స్పష్టమైంది.

డిసెంబర్ 16న ఐపీఎల్ వేలం

- గోవాలో ఉదయం 11 గంటలకు మినీ వేలం..

అధికారికంగా ప్రకటించిన బీసీసీఐ



స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్-2027 మినీ వేలానికి తేదీ, సమయం, వేదికను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఖరారు చేసింది. డిసెంబర్ 16న గోవాలో వేలం నిర్వహించనున్నట్లు ప్రకటించింది. బుధవారం ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. వేలం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. దీంతో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఈ వేలం మూడేళ్ల విరామం తర్వాత తిరిగి భారత్‌లో జరుగుతోంది. గత మూడు వేలాలు దుబాయ్, జెద్దా, అబుదాబిలో నిర్వహించారు. ఈసారి గోవాలోని ఐటీసీ గ్రాండ్ హోటల్ వేదికగా వేలం జరగనుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌తో పాటు జియోహాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.వేలానికి ముందు పది జట్లు 55 మంది విదేశీ ఆటగాళ్లతో సహా మొత్తం 184 మందిని తమ జట్లలో కొనసాగించాయి. మినీ వేలంలో 66 ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. వీటిలో 25 స్థానాలు విదేశీ ఆటగాళ్లకు కేటాయించారు.లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రూ.47.45 కోట్లతో అత్యధిక మిగిలిన నిధులతో వేలంలో పాల్గొననుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ వద్ద రూ.41.65 కోట్లు, సన్‌రైజర్స్ హైదరాబాద్ వద్ద రూ.40.15 కోట్లు మిగిలి ఉన్నాయి.

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అర్ష్‌దీప్ దూకుడు

- 12 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 19వ ర్యాంక్‌కు చేరిక



స్పోర్ట్స్ డెస్క్: ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ సత్తా చాటాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ముగిసిన అనంతరం విడుదలైన జాబితాలో బౌలర్ల విభాగంలో 12 స్థానాలు మెరుగుపరుచుకుని సంయుక్తంగా 19వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.న్యూజిలాండ్ బౌలర్ మ్యాట్ హెన్రీ 15 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 12వ ర్యాంక్‌కు చేరుకోగా, కైల్ జేమీసన్ 45వ స్థానానికి చేరాడు.బ్యాటర్ల విభాగంలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 806 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. విరాట్ కోహ్లీ 757 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్ టామ్ బాంటన్ ఆస్ట్రేలియాపై సాధించిన సెంచరీతో 34 స్థానాలు మెరుగుపరుచుకుని కెరీర్‌లోనే అత్యుత్తమంగా 13వ ర్యాంక్‌కు చేరాడు. జో రూట్ తొమ్మిదో స్థానంతో టాప్-10లోకి తిరిగి వచ్చాడు.టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ రిషభ్ పంత్ ఏడో స్థానానికి ఎగబాకాడు. జింబాబ్వే బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని సంయుక్తంగా 16వ ర్యాంక్‌కు చేరాడు.

ధోనీని దూషించినా.. జట్టులో కొనసాగించాడు!

● వ్యక్తిగత అహంకారం కంటే జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం..

ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు



భారత క్రికెట్ దిగ్గజం మహేంద్రసింగ్ ధోనీ నాయకత్వ శైలి ఎంత ప్రత్యేకమైనదో వెల్లడించే ఆసక్తికర సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. 2023 ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు చెందిన ఓ ఆటగాడు ధోనీతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఆయనను దూషించాడట. అయినప్పటికీ ధోనీ ఆ ఆటగాడిపై వ్యక్తిగత కోపాన్ని చూపకుండా జట్టులో కొనసాగించాడు. జట్టు ప్రయోజనాల కోసం తన ఆత్మగౌరవాన్ని సైతం పక్కనపెట్టిన ధోనీ నిర్ణయాన్ని మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా తాజాగా వెల్లడించారు.2023లో చెన్నై సూపర్ కింగ్స్ ఐపీఎల్ టైటిల్ గెలిచిన సమయంలో జరిగిన ఈ ఘటనను ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానల్‌లో వివరించారు. జట్టులోని ఓ యువ ఆటగాడు ధోనీతో చాలా దారుణంగా ప్రవర్తించాడని, దూషణలకు కూడా దిగాడని తెలిపారు. ఈ వ్యవహారం తీవ్రస్థాయికి చేరడంతో ఆ ఆటగాడిని జట్టు నుంచి పంపించేయాలని కొందరు ధోనీకి సూచించారన్నారు. ఆ ఆటగాడు లేకపోయినా జట్టు విజయవంతంగా ఆడగలదని వారు అభిప్రాయపడ్డారని వెల్లడించారు.**అహంకారం కంటే జట్టు విజయమే ముఖ్యం** అయితే ధోనీ మాత్రం వారి సూచనను అంగీకరించలేదు. ఆకాశ్ చోప్రా వెల్లడించిన వివరాల ప్రకారం.. 'అతను తెలివితక్కువగా ప్రవర్తిస్తున్నాడు. కానీ కెప్టెన్‌ను నేను. నా అహంకారాన్ని మధ్యలోకి తీసుకొస్తే అతడి సామాన్లు సర్దించి ఇంటికి పంపించేయగలను. కానీ అతను నాకు ఉపయోగపడతాడు. చెన్నై విజయానికి సహాయపడతాడు. అందుకే నా ఆత్మగౌరవాన్ని, అహంకారాన్ని పక్కనపెట్టి అతడిని జట్టులో కొనసాగిస్తాను' అని ధోనీ అన్నట్లు చోప్రా వివరించారు.ధోనీ తీసుకున్న ఈ నిర్ణయం అద్భుతమని ఆకాశ్ చోప్రా ప్రశంసించారు. వ్యక్తిగత అవమానాన్ని పక్కనపెట్టి జట్టు విజయాన్ని మాత్రమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. ఆ ఆటగాడి పేరును మాత్రం ఆయన వెల్లడించలేదు. ఈ ఘటనలో ఎవరి పేరునూ అధికారికంగా నిర్ధారించలేదు. **ఐదోసారి ఐపీఎల్ విజేతగా చెన్నై** ధోనీ నాయకత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ 2023లో ఐదోసారి ఐపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి మరోసారి విజేతగా నిలిచింది. అంతకుముందు 2010, 2011, 2018, 2021లోనూ చెన్నై టైటిళ్లు సాధించింది. ఆటగాళ్లను ప్రోత్సహించడం, క్లిష్ట పరిస్థితుల్లో ప్రశాంతంగా నిర్ణయాలు తీసుకోవడం, జట్టు అవసరాలకు అనుగుణంగా వ్యూహాలు రూపొందించడం ధోనీ నాయకత్వంలోని ప్రత్యేకతలుగా నిలిచాయి.ఒక ఆటగాడు తప్పు చేసినప్పుడు వెంటనే కఠిన నిర్ణయం తీసుకోవడం కంటే, అతడి సామర్థ్యాన్ని గుర్తించి జట్టు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించడం ధోనీ ప్రత్యేకతను తెలియజేస్తోంది. వ్యక్తిగత ప్రతిష్ఠను పక్కనపెట్టి జట్టు విజయానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఆయనకు క్రికెట్ ప్రపంచంలో ప్రత్యేక గౌరవం లభించింది.**ఆటకు వీడ్కోలు పలికినా.. చెరగని ముద్ర** ధోనీ ఐపీఎల్‌లో 278 మ్యాచ్‌లు ఆడి 5,439 పరుగులు సాధించాడు. వికెట్ కీపర్‌గా, కెప్టెన్‌గా, ఫినిషర్‌గా తనదైన ముద్ర వేశాడు. ఐపీఎల్ అభివృద్ధిలో ధోనీ పాత్ర ఎంతో కీలకమని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డారు. ధోనీ బ్యాటింగ్‌కు వచ్చిన ప్రతిసారీ ప్రేక్షకుల్లో ఉత్సాహం పెరిగేదని, ఆయన లేని లోటు ఐపీఎల్‌కు తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు. ధోనీ గొప్పతనం కేవలం సాధించిన పరుగులు, గెలిచిన ట్రోఫీల్లోనే లేదని ఈ ఘటన మరోసారి నిరూపిస్తోంది. ఆటగాళ్ల తప్పులను అర్థం చేసుకోవడం, వారి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం, వ్యక్తిగత భావోద్వేగాల కంటే జట్టు ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి లక్షణాలే ఆయనను ప్రత్యేకమైన నాయకుడిగా నిలబెట్టాయి. అందుకే ధోనీ ఆటకు దూరమైనా ఆయన నాయకత్వ పాఠాలు మాత్రం భవిష్యత్ తరాల క్రికెటర్లకు మార్గదర్శకంగా నిలవనున్నాయి.

20 ఏళ్ల అవసరాలకు క్రీడా వసతులు

● అంతర్జాతీయ ప్రమాణాలతో

మౌలిక సదుపాయాల అభివృద్ధి: మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్: తెలంగాణలో రాబోయే 20 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 నిర్వహణను రాష్ట్రానికి ఒక మంచి అవకాశంగా అభివర్ణించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం రూ.203.36 కోట్లు కేటాయించారని మంత్రి పేర్కొన్నారు. ఈ నిధులను తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం చేయకుండా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే శాశ్వత సదుపాయాల కల్పనకు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాలతో పాటు ఇతర క్రీడా వేదికలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.ఇన్వెస్ట్ తెలంగాణ ద్వారా క్రీడా రంగంలోకి ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆధునిక శిక్షణ కేంద్రాలు, స్టేడియాలు, క్రీడా పరికరాలు, క్రీడా విజ్ఞాన రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు కల్పిస్తామన్నారు.గ్రామీణ ప్రాంతాలు, గురుకుల విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు. ప్రముఖ క్రీడాకారుల సూచనలను స్వీకరించి, వారిని క్రీడా వేదికల అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామన్నారు.ఖేలో ఇండియా పోటీలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో క్రీడా రంగానికి రూ.1,500 కోట్ల నుంచి రూ.2,000 కోట్ల వరకు అదనపు నిధులు సాధించే దిశగా కృషి చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

మా అమ్మ నా సినిమానే ముందు చూస్తుంది: దుల్కర్



మలయాళ స్టార్ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన తాజా తెలుగు చిత్రం 'ఆకాశంలో ఒక తార'. ఈ సినిమా నవంబర్ 20న బాక్సాఫీస్ ముందుకు రాబోతోంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, సరిగ్గా అదే రోజు ఆయన తండ్రి, దిగ్గజ నటుడు మమ్ముట్టి నటించిన తమిళ చిత్రం 'ఓం' కూడా థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద తండ్రీకొడుకుల సినిమాల మధ్య ఆసక్తికరమైన పోటీ నెలకొంది. ఈ పోటీపై దుల్కర్ సల్మాన్ సరదాగా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

దర్శకుడు పవన్ సాధినేని రూపొందించిన 'ఆకాశంలో ఒక తార' చిత్రానికి సంబంధించి చెన్నైలో నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో దుల్కర్ సల్మాన్ పాల్గొన్నారు. ఒకే రోజున తండ్రీకొడుకుల చిత్రాలు విడుదల కానుండటంతో పోటీ తీవ్రంగా ఉంటుందా? అలాగే ఇంట్లో అమ్మ ఎవరి సినిమాను ముందుగా చూస్తారు? అని విలేకరులు దుల్కర్‌ను ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు దుల్కర్ చిరునవ్వుతో బదులిస్తూ.. తన తల్లి ఎల్లప్పుడూ తన వైపే ఉంటుందని, తన సినిమానే ముందుగా చూస్తుందని చమత్కరించారు. "నేను ఇన్ని సంవత్సరాలుగా నటిస్తున్నాను.. మీ అమ్మ నా సినిమాల గురించి ఎప్పుడూ ఇలా అడగలేదు, అలాగే నా చిత్రాలను ఇంత శ్రద్ధగా ఎప్పుడూ చూడలేదు. నువ్వు ఇండస్ట్రీకి వచ్చాకే నీ సినిమాలన్నింటినీ ఆమె ఎంతో ఆసక్తిగా చూస్తోంది అని మా నాన్న ఎప్పుడూ నాతో అంటుంటారు" అని దుల్కర్ సరదాగా పేర్కొన్నారు.అనంతరం ఈ పరిణామంపై ఆయన వివరిస్తూ.. ఇది తమకు ఒక గొప్ప ఆశీర్వాదం వంటిదని అన్నారు. "మేమిద్దరం మలయాళ నటులం. అయినప్పటికీ నా చిత్రం నేరుగా తెలుగులో వస్తుండగా, మా నాన్న చిత్రం 'ఓం' నేరుగా తమిళంలో విడుదలవుతోంది. ఇద్దరి చిత్రాలు ఒకేసారి రావడం మా ఇద్దరికీ ఎంతో సంతోషకరమైన, గర్వించదగ్గ సందర్భం" అని ఆయన తెలిపారు.

ఇక 'ఆకాశంలో ఒక తార' విషయానికి వస్తే, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి ఇప్పటికే 'యూ/ఏ') సర్టిఫికెట్ జారీ చేసింది. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది.

చెక్ బౌన్స్ కేసులో నిర్మాత బండ్ల గణేశ్‌కు ఏడాది జైలు శిక్ష



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్‌కు న్యాయస్థానంలో ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ఒంగోలు కోర్టు ఏడాది సాధారణ జైలు శిక్ష విధించింది. శిక్షతో పాటు రూ. 95 లక్షల భారీ జరిమానా విధిస్తూ న్యాయమూర్తి కీలక తీర్పు వెలువరించారు.

పూర్తి వివరాల్లోకి వెళితే... ఆర్థిక లావాదేవీలకు సంబంధించి జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి బండ్ల గణేశ్ తన నిర్మాణ సంస్థ 'పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్' పేరిట రూ. 95 లక్షల విలువైన చెక్ ఇచ్చారు. అయితే, బ్యాంక్ ఖాతాలో సరిపడా నిధులు లేకపోవడంతో ఆ చెక్ బౌన్స్ అయింది. నగదు చెల్లింపు విషయంలో న్యాయం జరగకపోవడంతో బాధితుడు ఒంగోలు కోర్టును ఆశ్రయించారు.

ఈ కేసుపై న్యాయస్థానంలో సుదీర్ఘంగా విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం, నేరం రుజువు కావడంతో కోర్టు బండ్ల గణేశ్‌ను దోషిగా తేల్చింది. ఆయనకు ఏడాది సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 95 లక్షల జరిమానా విధించింది. జరిమానా మొత్తంతో పాటు, ఈ కేసు విచారణ నిమిత్తం బాధితుడికి అయిన కోర్టు ఖర్చులను కూడా బండ్ల గణేశే పూర్తిగా భరించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు.గతంలోనూ పలు చెక్ బౌన్స్ కేసుల్లో బండ్ల గణేశ్‌కు న్యాయస్థానాలు జైలు శిక్షలు విధించగా, ఆయన పైకోర్టుల్లో అప్పీల్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే.

తమిళంలోకి ఆనంద్ దేవరకొండ సినిమా



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తమ్ముడు, యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన తెలుగులో నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'గం గం గణేశా' ఇప్పుడు తమిళ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాను తమిళంలో 'జై జై గణేశా' పేరుతో అనువదించి విడుదల చేస్తున్నారు. జేజే మూవీస్ పతాకంపై నిర్మాత విజయ్ మాధవన్ ఈ చిత్రాన్ని తమిళంలో రిలీజ్ చేస్తున్నారు. పూర్తిస్థాయి యాక్షన్, థ్రిల్లర్, కామెడీ అంశాలతో వినోదాత్మక చిత్రంగా దీనిని రూపొందించారు. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ సరసన నయన్ సారిక, ప్రగతి శ్రీవాస్తవ హీరోయిన్లుగా నటించారు. ప్రతినాయకుడి పాత్రలో రాజ్ అరుణ్ నటించగా, దర్శకుడు ఉదయ్ బొమ్మిశెట్టి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. వెన్నెల కిశోర్, సత్యం రాజేష్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.

తెలుగులో ఒక చిన్నపాటి దొంగ పాత్రలో ఆనంద్ దేవరకొండ నటన, వినోదం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విభిన్న కథలతో తెలుగులో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న ఆనంద్ దేవరకొండ, ఇప్పుడు 'జై జై గణేశా' ద్వారా కోలీవుడ్ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమయ్యారు.

గోదారి గట్టు, మీసాల పిల్లను మించి మరోటి..!



2027 సంక్రాంతి పండుగ కొన్ని నెలలు ఉండగానే తెలుగు సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా సంక్రాంతికి విడుదల కాబోతున్న సినిమాల కోసం ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి అనగానే తెలుగు సినిమా ఇండస్ట్రీలో అనిల్ రావిపూడి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన బ్యాక్ టు బ్యాక్ సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలతో వచ్చాడు. ఆ రెండు సినిమాలు ఏ రేంజ్ విజయాన్ని సొంతం చేసుకున్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాకుండానే కేవలం తెలుగు వర్షన్‌తో ఏకంగా రూ.300 కోట్లు అంతకు మించి వసూళ్లు చేసిన సినిమాలుగా రికార్డ్ సృష్టించాయి. రాజమౌళి సినిమాలకు సైతం సాధ్యం కాని రికార్డ్‌లను అనిల్ రావిపూడి తన సంక్రాంతి సినిమాలతో సొంతం చేసుకున్నాడు. అందుకే ఆయన నుంచి 2027 సంక్రాంతికి రాబోతున్న 'జనవరి 12 విడుదల' సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. సంక్రాంతికి జనవరి 12 విడుదల సినిమా... వెంకటేష్, కళ్యాణ్ రామ్‌లు హీరోలుగా నటిస్తూ ఉండగా కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్స్‌గా కనిపించబోతున్నారు. వెంకటేష్‌కి జోడీగా కీర్తి సురేష్ నటిస్తూ ఉండగా, కళ్యాణ్ రామ్‌కు జోడీగా కృతి శెట్టి కనిపించబోతుంది. వెంకటేష్, కళ్యాణ్ రామ్‌లు బావ బామ్మర్ధి కావడంతో వినోదం పీక్స్‌లో ఉంటుందని తెలుస్తోంది. కళ్యాణ్ రామ్‌కి అక్కగా లేదా చెల్లిగా కీర్తి సురేష్ కనిపించబోతుంది. వీరిద్దరి కాంబో సీన్స్ ఫుల్ టు కామెడీ అన్నట్లుగా ఉండబోతున్నట్లు యూనిట్ సభ్యులు చెబుతున్నారు. అంతే కాకుండా వెంకటేష్, కీర్తి సురేష్ కాంబోలో వచ్చే సీన్స్ సైతం గతంలో వచ్చిన ఎఫ్ 2 సినిమాను గుర్తు చేస్తాయని అంటున్నారు. మొత్తానికి సినిమాపై అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. దాంతో సినిమా నుంచి ఎప్పుడు ప్రమోషనల్ స్టఫ్ విడుదల అవుతుందా, పాటలు ఎప్పుడు వస్తాయా అని అభిమానులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్, కళ్యాణ్ రామ్... అనిల్ రావిపూడి గత సంక్రాంతి సినిమాలు అయిన సంక్రాంతికి వస్తున్నాం నుంచి మొదటి పాటను డిసెంబర్ నెలలో విడుదల చేయగా, మన శంకరవర ప్రసాద్ గారు సినిమా మొదటి పాటను మూడు నెలల ముందుగానే అంటే అక్టోబర్‌లోనే విడుదల చేయడం జరిగింది. ఆ రెండు పాటల వల్ల సినిమాల యొక్క మార్కెట్ డబుల్ అయింది, ప్రేక్షకుల్లో అంచనాలు రెండు మూడు రెట్లు పెరిగాయి అనడంలో సందేహం లేదు. అందుకే అనిల్ రావిపూడి 'జనవరి 12 విడుదల' సినిమా మొదటి పాట విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ మొదటి వారంలో జనవరి 12 విడుదల సినిమా నుంచి మొదటి పాట విడుదలకు రెడీ అవుతోంది. ఇప్పటికే సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. ఆ పాటకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను చిన్న కామెడీ స్కిట్‌గా రెడీ చేశారని కూడా యూనిట్ సభ్యుల నుంచి సమాచారం అందుతోంది.

ఆ మూవీ సెట్లో టార్చర్ చూపించారు..
- పూజిత పొన్నాడ!



ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నంకు చెందిన పూజిత పొన్నాడ ఇంజనీరింగ్ పూర్తి చేసి టాటా కన్సల్టెన్సీ లో ఉద్యోగం చేస్తున్న సమయంలోనే.. తనకంటూ ఒక ఐడెంటిటీ క్రియేట్ చేసుకోవడానికి సినిమా రంగంలోకి అడుగు పెట్టింది. అలా తొలిసారి 2015లో 'ఉప్మా తినేసింది' అనే షార్ట్ ఫిల్మ్ తో కెరియర్ మొదలుపెట్టిన ఈమె.. 2016లో ఊపిరి చిత్రంలో గ్యాలరీ మేనేజర్ గా నటించి.. ఆ తర్వాత రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రియురాలిగా పద్మ క్యారెక్టర్ తో ప్రేక్షకులను అలరించింది పూజిత. తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, 7 , కల్కి వంటి చిత్రాలలో కీలక పాత్రలు పోషించిన పూజిత.. తొలిసారి హీరోయిన్ గా నటించిన చిత్రం వేర్ ఈజ్ ది వెంకటలక్ష్మి.. అదే నేను చేసిన తప్పు కూడా.అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో తనకు టార్చర్ అంటే ఏంటో చూపించారు అంటూ దాదాపు ఏడేళ్ల తర్వాత తాను అనుభవించిన ఇబ్బందులను బయటపెట్టి అందరిని ఆశ్చర్యపరిచింది పూజిత పొన్నాడ.

గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమా హారర్ డ్రామాగా రూపొందుతోంది. ఇందులో సస్పెన్స్, ఎమోషన్స్ కీలకంగా ఉండనున్నాయి. పైగా కమిటీ కుర్రోళ్ళు సేమ్ ఈశ్వర్ రాచిరాజు ఇందులో హీరోగా నటిస్తున్నారు. నందు, లిఖిత తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.నన్ను నేను ప్రూవ్ చేసుకోవడానికి మంచి ప్లాట్ఫారం దొరికింది అనుకున్నాను. కానీ ఆ సినిమా షూటింగ్ సెట్లోకి అడుగుపెట్టాక తొలిసారి నా జీవితంలో వరస్ట్ సిచువేషన్ ని ఫేస్ చేశాను. ముఖ్యంగా ఈ విషయాన్ని నేను ఎప్పుడూ ఎక్కడ ఎవరితోనో చెప్పుకోలేదు. ఈ సినిమా షూటింగ్ సమయంలో నన్ను టార్చర్ చేశారు. బలవంతంగా నటించమని ఇబ్బంది పెట్టారు. నిజానికి నేను చాలా స్ట్రైట్ ఫార్వర్డ్ గా ఉంటాను. కానీ ఈ సినిమా సమయంలో నేను చాలా ఇబ్బంది పడ్డానుముఖ్యంగా నేను ఇండస్ట్రీలోకి అప్పుడే కొత్తగా వచ్చాను. ఇండస్ట్రీ గురించి ఏమీ తెలియదు. పైగా ఎవరు తెలియదు. నిజానికి నేను రంగస్థలం, మైత్రి మేకర్స్ వంటి మంచి టీమ్లతో పనిచేశాను. అందులో సుకుమార్ , రామ్ చరణ్ లతో పని చేయడం చాలా అద్భుతంగా అనిపించింది. నేను రంగస్థలం సినిమా కోసం ఏడు రోజులు మాత్రమే పని చేశాను. ఆ సినిమా షూటింగ్ కూడా రాత్రివేళలో జరిగింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com